
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
సిద్దిపేట
20
శుక్రవారం 11 ఆగస్టు 2017



'నులిపురుగులు ప్రమాదకరం'



పుల్లూరు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రలు వేస్తున్న వైద్యసిబ్బంది

7 లో



సిద్దిపేట పట్టణం

అగ్రిమెంట్ ఉండాల్సిందే!

- నూతన భవనాలకు అఫిడవిట్ పత్రం సమర్పిస్తేనే మున్సిపాలిటీ నుంచి అనుమతి
- నిర్మాణాల్లో తేడాలొస్తే చర్యలు తీసుకునేలా అంగీకారం
- ఈ నెల నుంచే అమలుకు శ్రీకారం
- 'కామన్ అండర్ టేకింగ్' విధానంతో గుబులు

5



సిద్దిపేట మున్సిపల్ కార్యాలయం

"మీరు కొత్త ఇల్లు కానీ కమర్షియల్ కాంప్లెక్స్‌కానీ కట్టాలనుకుంటున్నారా? ఎప్పటిలాగానే అనుమతి కోసం ఓ బిల్డింగ్ ప్లాన్, కట్టుకునేందుకు మరో ప్లాన్ గీయిస్తున్నారా...? ఆగండాగండి. ఎందుకంటే మీరు అలా చేయడం ఇక కుదరదు". ఎందుకంటే పురపాలకశాఖ ఓ కొత్త అస్త్రాన్ని తీసుకొచ్చింది. అదే 'కామన్ అండర్ టేకింగ్' అఫిడవిట్. అంటే మనం నిర్మిస్తున్న ఇల్లు, కమర్షియల్ కాంప్లెక్స్‌లు పురపాలక శాఖ నిబంధనల మేరకే కట్టుకుంటామని లేదంటే దానిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకునే అధికారం పురపాలక అధికారులకు ఇస్తున్నామని మనమే ఒప్పకుంటూ రాసి ఇచ్చే అంగీకార పత్రమే కామన్ అండర్ టేకింగ్ అఫిడవిట్. జీవో నెంబర్ 168 ప్రకారం ఇక నుంచి కొత్తగా నిర్మించే భవనాలకు ఇది వర్తిస్తుంది.

- సిద్దిపేట మునిసిపాలిటీ

పెద్ద వైద్యం ఇక సిద్ధం

- జిల్లా ఆస్పత్రికి డయాలసిస్ పరికరాలు
- ఆగస్టు 15న ప్రారంభించే అవకాశం
- మంత్రి హరీశ్‌రావు కృషితో ఏర్పాటు
- కిడ్నీ బాధితులకు ఉపశమనం
- సిబ్బందిని నియమించనున్న డిమేడ్ హెల్త్‌కేర్ సంస్థ

4



డయాలసిస్ పరికరాలను తీసుకొస్తున్న సిబ్బంది



పశువులకూ

ఆధార్!

- చెవులకు 12 అంకెల నంబర్‌తో పాటు బార్‌కోడ్
- ఆన్‌లైన్‌లో పశువులు, రైతుల వివరాలు

10 లో

కరుణించని విద్యుత్ అధికారులు

కనికరించని వానలు

- రైతులకు కలగానే నిరంతర విద్యుత్
- హబ్షీపూర్ సబ్‌స్టేషన్‌లో పాడైన పవర్ ట్రాన్స్‌ఫార్మర్
- తుకాపూర్, సిద్దిపేట సబ్‌స్టేషన్లకు మళ్లింపు
- 20 రోజులుగా మరమ్మతులకు నోచుకోని వైనం
- ముదురుతున్న తుకాలతో రైతన్న ఆందోళన
- కనికరించని వరుణదేవుడు
- ముసురు చినుకులతోనే సరి

5



చెడిపోయిన పవర్‌ట్రాన్స్‌ఫార్మర్



ఎండుతున్న వరినాట్లు

జిల్లా అంతటా వర్షాలు కురిస్తే.. దుబ్బాకలో ముసురు చినుకులతో సరిపెట్టి వరుణుడు మబ్బులోనే దాక్కున్నాడు. జిల్లాలో నిరంతర సరఫరాకు సర్కారు వరమిస్తే.. ఇక్కడి అధికారుల నిర్లక్ష్యం రైతన్నకు కన్నీరు మిగిల్చింది. సమయానికి విద్యుత్ సరఫరా లేక.. సకాలంలో వానలు కురవక రైతుల పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిగా మారింది..



పారిశ్రామికవాడ శాంతిభద్రతల
పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

• పటాన్‌చెరు డీఎస్పీ సీతారాం

పటాన్‌చెరు: కొత్తగా ఏర్పడిన కీలకమైన పటాన్‌చెరు పారిశ్రామిక వాడ పోలీసు సబ్‌డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని డీఎస్పీ సీతారాం తెలిపారు. పలు విషయాలపై ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడారు.

పటాన్‌చెరు డీఎస్పీగా మీరు రూపొందించుకున్న ప్రణాళిక ఏమిటి?

పటాన్‌చెరు డివిజన్‌కు మొదటి డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించా. ఇక్కడ గతంలో కన్నా ఎక్కువగా తనిఖీలు నిర్వహించడం, అనుమానాస్పద వ్యక్తులను అదుపులోకి తీసుకుని ప్రశ్నించడం, పాతనేరస్తుల కదలికలపై కన్నేయడం తదితర చర్యలు తీసుకున్నాం. రాత్రివేళల్లో కాలనీలు, గ్రామాల్లో గస్తీని పెంచాం.

ట్రాఫిక్ భద్రత కోసం తీసుకున్న చర్యలు ఏమిటి?

జాతీయ రహదారిపై ట్రాఫిక్‌ను చక్కదిద్దాం. సిగ్నల్స్ ఏర్పాటు, రోడ్లను విస్తరించాలని జాతీయ రహదారుల అధికారులకు లేఖలు వ్రాశాం. జాతీయ రహదారిపై బీరంగూడా, పటాన్‌చెరు, ఇస్నాపూర్, ముత్తంగి, రుద్రారం గ్రామాల వద్ద ఎక్స్‌రోడ్లు, వైజంక్షన్‌లను మూసివేసి సింగిల్‌వేలను ఏర్పాటు చేయడం వల్ల ఎక్కడా ట్రాఫిక్ సమస్య తలెత్తడంలేదు.

ఈవ్‌టీజింగ్, అమ్మాయిల వేధింపులను ఎలా నియంత్రిస్తున్నారు?

ప్రత్యేక షీటీంలను ఏర్పాటు చేశాం. పలు ప్రాంతాల్లో మఫ్టీల్లో షీటీం సభ్యులు చురుకుగా పనిచేస్తున్నారు. ఈవ్‌టీజింగ్ కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొంటున్న నాలుగు గ్యాంగ్‌లను అరెస్ట్ చేసి రిమాండ్ చేశాం. వేధింపులకు పాల్పడే వారిపై ధైర్యంగా మహిళలు పోలీసులకు ఫిర్యాదు చేయాలి.

దొంగతనాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

పటాన్‌చెరు, ఐడీఏ బొల్లారం పారిశ్రామిక వాడల్లో మూతపడిన పరిశ్రమలను తనిఖీలు నిర్వహిస్తున్నాం. అసాంఘిక శక్తులకు అడ్డాలుగా మారకుండా చర్యలు తీసుకుంటున్నాం.

భూతగాదాలు, ఆర్థికపరమైన నేరగాళ్లను ఎలా అదుపు చేస్తున్నారు?

కొందరు వ్యక్తులుగా ముఠాలుగా ఏర్పడి డబుల్ రిజిస్ట్రేషన్లు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటుంన్నాం.

కొత్త డివిజన్ పరిధిలో సిబ్బంది కొరత ఉందా?

సిబ్బంది కొరత కొంత ఉంది. కొత్తగా ఏర్పడిన అమీన్‌పూర్ స్టేషన్‌లో కార్యకలాపాలు సిబ్బంది కొరత వల్ల పూర్తి స్థాయిలో ప్రారంభంకాలేదు. మొన్నటి వరకు హత్నూర, జిన్నారం స్టేషన్లకు ఎస్ఐలు లేరు. ప్రస్తుతం పరిస్థితి మెరుగుపడుతోంది. కేవలం శాంతిభద్రతల పరిరక్షణనే కాకుండా సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నాం.

యువత అనుకుంటే ఏదైనా సాధించొచ్చు. నిరుద్యోగులకు అండగా నిలవొచ్చు. విద్యార్థుల్లో జ్ఞానం నింపొచ్చు. ఊరిలో సమస్యలు పరిష్కరించొచ్చు.. గ్రామంలో అందరూ కలిసి ఉండేలా ఐకమత్యాన్ని ఏర్పరచవొచ్చు. ఇవన్నీ చేయగల సత్తా యూత్‌కే ఉంటుంది. ఈ సిద్ధాంతాన్నే నమ్మింది తుర్కపల్లికి చెందిన స్నేహపూర్వక యువజన సంఘం. అదే బాటలో నడుస్తూ ఆదర్శంగా నిలుస్తోంది. గ్రామంలో గ్రంథాలయం నెలకొల్పింది. ఊరి సమస్యలు తెలుసుకుని చేతనైనంత చేయూతనిస్తోంది.



యువజన సంఘం ఆధ్వర్యంలో మొక్కలు నాటుతున్న విద్యార్థులు (ఫైల్)

'స్నేహపూర్వక' సాయం

• స్వచ్ఛంద సేవల్లో ఆదర్శం స్నేహ పూర్వక యువజన సంఘం

• దాతల సహకారంతో గ్రంథాలయం ఏర్పాటు

నారాయణఖేడ్ : ఒకరికి ఒకరు అండగా ఉంటే ఎంతటి అసాధ్యాన్ని అయినా సుసాధ్యం చేయవచ్చు. ఇందుకు నిదర్శనమే సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం తుర్కపల్లికి చెందిన స్నేహపూర్వక యువజన సంఘం సభ్యులు. తుర్కపల్లి గ్రామంలో అనేక మంది చదువుకున్న యువకులు ఉన్నారు. వారంతా పోటీ పరీక్షలకు ప్రిపేర్ కావడానికి, చదువులో ప్రతిభ చాటడానికి సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులుపడుతున్నారు. ఈ విషయాన్ని గమనించిన స్నేహ పూర్వక యువజన సంఘం సభ్యులు గ్రామంలో స్వచ్ఛందంగా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని సంకల్పించారు. అనుకున్నదే తడువుగా గ్రామస్థుల సహకారంతో లైబ్రరీ ఏర్పాటు కోసం స్థలాన్ని కొనుగోలు చేశారు. అనంతరం ప్రముఖ వ్యక్తుల సహాయ సహకారాలతో మరో రూ. 50 వేలు వెచ్చించి పుస్తకాలను కొనుగోలు చేశారు. దాదాపు ఐదు సంవత్సరాల క్రితం అప్పటి జిల్లా విద్యాధికారి రమేశ్ ద్వారా గ్రంథాలయాన్ని ప్రారంభించారు. గ్రంథాలయంలో వివిధ పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను సమకూర్చారు. అవన్నీ గ్రామంలోని చదువుకున్న యువకులకు ఎంతోగాను ఉపయోగపడుతున్నాయి. అంతేకాకుండా నాలుగు దిన పత్రికలను కూడా గ్రంథాలయంలో ఉంచుతుండడంతో రోజూ గ్రామస్థులు అక్కడికి వెళ్లి పత్రికలు చదువుతున్నారు. అందరికీ అవసరమయ్యే కొన్ని పుస్తకాలను కూడా ఉంచడంతో గ్రామస్థులంతా చదవడాన్ని అలవాటుగా మార్చుకున్నారు. యువజన సంఘం సభ్యులు గ్రామంలో మొక్కలు నాటడం, క్రీడా పోటీలు నిర్వహించడం, వివిధ ఉత్సవాల్లో పాల్గొనడం, తదితర కార్యక్రమాలు చేపడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. యువతకు భరోసానిస్తున్నారు. గ్రామస్థులందరి చేత అభిమానం చూరగొంటున్నారు.



తుర్కపల్లి గ్రామంలో క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్న స్నేహపూర్వక యువజన సంఘం నాయకులు

అందరి సహకారంతోనే ఏర్పాటు



గ్రామంలోని అందరూ సహకరించడం వల్లే తమ యువజన సంఘం ద్వారా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశాం. గ్రంథాలయం ఏర్పాటుకు మాజీ సర్పంచ్ లక్ష్మయ్యతో పాటు అప్పటి జిల్లా విద్యాధికారి, అప్పటి డిప్యూటీ డీఈవో సంగ్ శెట్టిలు కూడా ప్రోత్సాహం అందించారు.

- ప్రవీణ్‌చారి, వ్యవస్థాపకుడు

చాలా ఆనందంగా ఉంది



గ్రామంలోని యువకులందరం కలసి ఏర్పాటు చేసిన గ్రంథాలయం నిరుద్యోగులకు ఉపయోగపడడం చాలా ఆనందంగా ఉంది. సభ్యులంతా సహాయ సహకారాలు అందించడం వల్ల గ్రంథాలయాన్ని చక్కగా నిర్వహించ గల్గుతున్నామన్నారు.

- జ్ఞానేశ్వర్, యువజన సంఘం సభ్యుడు

ప్రోత్సహిస్తే మరిన్ని చేపడతాం



గ్రామస్థులంతా గ్రంథాలయం ఏర్పాటుకు ప్రోత్సహించారు. అలాగే సామాజిక కార్యక్రమాలకు ప్రోత్సాహం అందిస్తే మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తాం. ఏ కార్యక్రమం చేపట్టిన అందరూ సహాయ సహకారాలు అందిస్తేనే లక్ష్యాన్ని చేరుకోగల్గుతాం.

- కిషన్, యువజన సంఘం సభ్యుడు

సెర్ప్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

• అంబాల భిక్షపతి, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు

ఉద్యోగపర్వం



ఐదు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి. సుప్రీం కోర్టు తీర్పు ఆధారంగా సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి. ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వక పోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి. అర్హులైన సెర్ప్ ఉద్యోగులందరికీ పదోన్నతి కల్పించి వేతనం చెల్లించాలి. విధి నిర్వహణలో చనిపోయిన వారి కుటుంబ సభ్యుల కోసం కారుణ్య నియామకాలు చేపట్టాలి. స్త్రీనిధి బ్యాంకు నిర్వహణకు సెర్ప్ ఉద్యోగులను తీసుకోవాలి. ఎస్ఆర్‌ఎను హెచ్ఆర్ఎగా మార్చి డీఏ చెల్లించాలి. గ్రామ స్థాయిలో పని చేసే వీవోలకు వేతనాలకు బడ్జెట్ కేటాయించాలి. ప్రభుత్వమే ఉద్యోగులందరికీ ప్రీమియం చెల్లించి బీమా సౌకర్యం కల్పించాలి.

- హుస్నాబాద్

లోక కల్యాణానికే ఉమామహేశ్వరాలయం

• మహేశ్వర శర్మ, జ్యోతిర్వాస్తు విద్యా పీఠం సిద్దాంతి

భక్తి



లోక కల్యాణానికే కైలాస ప్రస్తాన మహామేరు పంచముఖ ఉమా మహేశ్వర స్వామి దేవాలయాన్ని నిర్మిస్తున్నాం. ఈ ఆలయాన్ని సంగారెడ్డి మండలం ఫసవ్‌వాది గ్రామ సమీపంలో వేదపండితుల మంత్రోచ్చనల మధ్య నిర్మిస్తున్నాం. ఆలయ నిర్మాణంలో భక్తులను భాగస్వాములుగా చేసి ఒక్కొక్క భక్తుడు తమకు తోచిన విధంగా విరాళాలు అందజేసి ఆలయ నిర్మాణానికి ప్రత్యేక పూజలో పాల్గొనే విధంగా కార్యక్రమాలు సాగుతున్నాయి. భక్తుల అత్యంత పవిత్ర కార్యమైన ఆలయ నిర్మాణంలో సంకల్పబలంతో భక్తి శ్రద్ధలతో పూజలు చేసిన పిదప ఎలాంటి అవరోధాలు రాకుండా ఆలయ నిర్మాణం పూర్తి చేసుకుంటుంది. భక్తులు తమ పాప విమోచనాన్ని పొందేందుకు ఇది చక్కని అవకాశం. ఉమామహేశ్వర స్వామి ఆశీస్సులతో భక్తుల కుటుంబాల్లో సుఖశాంతులు కలుగుతాయి. ఆలయంలో పూజలు చేసేందుకు వీలు కాని భక్తులు తమ ఇంటి వద్ద ఉదయం ఓ గంట సమయాన్ని కేటాయించి స్వామి వారిని స్మరిస్తూ ఉన్నా పుణ్యఫలం దక్కుతుంది.

- సంగారెడ్డి రూరల్

కొనసాగుతున్న సెల్లార్ల కూల్చివేత



అక్రమ షట్టర్లను కూల్చివేస్తున్న అధికారులు



అధికారులతో వాగ్వాదానికి దిగిన దుకాణదారులు

సిద్దిపేట మునిసిపాలిటీ : సిద్దిపేట పట్టణంలో సెల్లార్ల ఆక్రమణల కూల్చివేతలు గురువారం కొనసాగాయి. సెల్లార్ల ఆక్రమణలపై నోటీసులు ఇచ్చినా స్పందించని భవనాల సెల్లార్లను పట్టణంలో బుధవారం నుంచి తొలగిస్తున్న విషయం తెలిసిందే. పట్టణంలోని సెల్లార్ల ఆక్రమణలను తొలగించే వరకు కొనసాగిస్తామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పలు భవనాల్లోని దుకాణాదారులు అధికారులను అడ్డగించడంతో స్వల్ప ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. తమ దుకాణాలలోని సామానులను తామే తొలగించుకుంటామని , ఇందుకోసం రెండు మూడు రోజుల గడువు కావాలని వారు అధికారులతో వాగ్వాదానికి దిగారు. పోలీసు బందోబస్తు నడుమ కూల్చివేతలు కొనసాగాయి.

సెల్లార్ల ఆక్రమణలు తొలగించాలి

పట్టణంలోని అన్ని భవనాల్లో ఉన్న సెల్లార్లను అధికారులు పూర్తిగా తొలగించాలని అపుడే పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య తీరుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. అధికారులు వెనుకంజ వేయకుండా సెల్లార్లపై చర్యలు తీసుకోవాలన్నారు.

డిగ్రీ అడ్మిషన్ల తేదీ పొడిగింపు

సిద్దిపేట కల్చరల్ : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 2017-18 సంవత్సరానికి గాను ప్రథమ, ద్వితీయ , తృతీయ సంవత్సరాల అడ్మిషన్లకై ఈ నెల 24వ తేదీ వరకు గడువు పొడిగించారని విద్యాకేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎ. రేణుకాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. టీఎస్ ఆన్‌లైన్, మీ సేవ కేంద్రాల్లో నగదు చెల్లించి అడ్మిషన్ పొందాలని ఆమె తెలిపారు. ఇతర వివరాలకు 08457-223826, 7382929615 నంబర్లలో సంప్రదించగలరని తెలిపారు.

పిడుగు పాటుకు ఎద్దు మృతి

కోహెడ: కోహెడ మండలం తీగలకుంటపల్లిలో బుధవారం రాత్రి మెతుకు మాధవరెడ్డికి చెందిన ఎద్దు పిడుగు పాటుకు గురై మృతి చెందింది. వ్యవసాయ బావి వద్ద పశువులను కట్టెసి రాత్రి ఇంటికి వచ్చాడు. గురువారం తెల్లవారు జామున వ్యవసాయ బావి వద్దకు వెళ్లగా ఒక్క ఎద్దు పిడుగుపాటుకు గురై మృతి చెందింది.

కొనసాగుతున్న సెల్లార్ల కూల్చివేత



అక్రమ షట్టర్లను కూల్చివేస్తున్న అధికారులు



అధికారులతో వాగ్వాదానికి దిగిన దుకాణదారులు

సిద్దిపేట మునిసిపాలిటీ : సిద్దిపేట పట్టణంలో సెల్లార్ల ఆక్రమణల కూల్చివేతలు గురువారం కొనసాగాయి. సెల్లార్ల ఆక్రమణలపై నోటీసులు ఇచ్చినా స్పందించని భవనాల సెల్లార్లను పట్టణంలో బుధవారం నుంచి తొలగిస్తున్న విషయం తెలిసిందే. పట్టణంలోని సెల్లార్ల ఆక్రమణలను తొలగించే వరకు కొనసాగిస్తామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పలు భవనాల్లోని దుకాణాదారులు అధికారులను అడ్డగించడంతో స్వల్ప ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. తమ దుకాణాలలోని సామానులను తామే తొలగించుకుంటామని , ఇందుకోసం రెండు మూడు రోజుల గడువు కావాలని వారు అధికారులతో వాగ్వాదానికి దిగారు. పోలీసు బందోబస్తు నడుమ కూల్చివేతలు కొనసాగాయి.

సెల్లార్ల ఆక్రమణలు తొలగించాలి

పట్టణంలోని అన్ని భవనాల్లో ఉన్న సెల్లార్లను అధికారులు పూర్తిగా తొలగించాలని అపుడే పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య తీరుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. అధికారులు వెనుకంజ వేయకుండా సెల్లార్లపై చర్యలు తీసుకోవాలన్నారు.

డిగ్రీ అడ్మిషన్ల తేదీ పొడిగింపు

సిద్దిపేట కల్చరల్ : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 2017-18 సంవత్సరానికి గాను ప్రథమ, ద్వితీయ , తృతీయ సంవత్సరాల అడ్మిషన్లకై ఈ నెల 24వ తేదీ వరకు గడువు పొడిగించారని విద్యాకేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎ. రేణుకాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. టీఎస్ ఆన్‌లైన్, మీ సేవ కేంద్రాల్లో నగదు చెల్లించి అడ్మిషన్ పొందాలని ఆమె తెలిపారు. ఇతర వివరాలకు 08457-223826, 7382929615 నంబర్లలో సంప్రదించగలరని తెలిపారు.

పిడుగు పాటుకు ఎద్దు మృతి

కోహెడ: కోహెడ మండలం తీగలకుంటపల్లిలో బుధవారం రాత్రి మెతుకు మాధవరెడ్డికి చెందిన ఎద్దు పిడుగు పాటుకు గురై మృతి చెందింది. వ్యవసాయ బావి వద్ద పశువులను కట్టెసి రాత్రి ఇంటికి వచ్చాడు. గురువారం తెల్లవారు జామున వ్యవసాయ బావి వద్దకు వెళ్లగా ఒక్క ఎద్దు పిడుగుపాటుకు గురై మృతి చెందింది.

సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.1.60 కోట్లు మంజూరు

- భువనగిరి ఎంపీ బూర నర్సయ్య చొరవతో ఉపాధిహామీ నిధులు కేటాయింపు

చేర్యాల : భువనగిరి ఎంపీ బూరనర్సయ్య చొరవతో చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు మండలాల్లోని పలు గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణానికి రూ.1.60 కోట్ల నిధులు మంజూరైనట్లు ఎంపీ పీఏ రాజు తెలిపారు. ఎంపీ ల్యాడ్స్ నిధుల్లోనుంచి 20శాతం బదలాయించి మంత్రి హరీశ్, జూపల్లి సహకారంతో ఆయా మండలాల్లోని 32 గ్రామాలకు ఉపాధిహామీ నిధులు కేటాయింపజేశారన్నారు. చేర్యాల మండలం వీరన్నపేట, చుంచనకోట, ముస్త్యాల, చేర్యాల, గుర్జకుంట, వేచరేణి, నాగపురి, కడవేరుగు, దానంపల్లి, ఆకునూరు, దొమ్మాట, పోతిరెడ్డిపల్లి, రాంపూర్, తాడూరు, కొమురవెల్లి మండలంలోని కొమురవెల్లి, అయినాపూర్, మద్దూరు మండలంలోని నర్సాయపల్లి, గాగిల్లాపూర్, కొండాపూర్, గట్టుమల్లన్న, కమలాయపల్లి, బెక్కల్, లింగాపూర్, సలాక్‌పూర్, రేబర్తి, కూటిగల్, మర్మాముల గ్రామాలకు రూ.5 లక్షల చొప్పున నిధులు మంజూరీ చేసినట్లు పేర్కొన్నారు. చేర్యాల, మద్దూరు మండలాల ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, మందమాధవి యాదగిరితో పాటు ఇతర ప్రజాప్రతినిధులకు ప్రొసిడింగ్ ప్రతులు అందచేశారు.


సమావేశంలో మాట్లాడుతున్న పాపారావు

బీజేపీని బలోపేతం చేయాలి

- బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ఇన్‌చార్జి పాపారావు

నంగునూరు : కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ గ్రామస్థాయి నుంచి బీజేపీని బలోపేతం చేసేందుకు ప్రతికార్యకర్త కృషి చేయాలని బీజేపీ రాష్ట్రకార్యదర్శి, సిద్దిపేట జిల్లా ఇన్‌చార్జి పాపారావు కోరారు. గురువారం నంగునూరు మండలం బద్దిపడగలో ఏర్పాటు చేసిన బీజేపీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడలన్నారు. ఎన్నికల ముందు టీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించిదన్నారు. దళితులకు మూడు ఎకరాలు, ఇంటికో ఉద్యోగం, డబుల్ బెడ్‌రూంల పథకం అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలనుఎండగట్టలన్నారు. బీజేపీ మండలాధ్యక్షుడు పెరాల తిరుపతిరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి బాలేశ్, విద్యాసాగర్, శశిధర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పీఆర్టీయూతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం

- ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి

హుస్నాబాద్‌రూరల్ : ఉపాధ్యాయుల సమస్యలు పీఆర్టీయూతోనే పరిష్కారమౌతున్నాయని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. గురువారం హుస్నాబాద్‌లోని వీఎల్‌రెడ్డిగార్డెన్‌లో మండల శాఖ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్‌రూల్స్ సాధించడానికి ఏళ్ల తరబడి పోరాటం చేశామన్నారు. సకలజనుల సమ్మెలో పాల్గొన్న ఉపాధ్యాయులకు స్పెషల్‌లీవ్, మహిళా ఉపాధ్యాయులకు 90 రోజుల శిశుసంరక్షణ సెలవుల మంజూరుకు పోరాడి సాధించిన ఘనత పీఆర్టీయూకే దక్కిందన్నారు. మండలశాఖ అధ్యక్షుడుమల్కిరెడ్డి మోహన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రధానకార్యదర్శి టి.నాగేశ్వర్, మండల నాయకులు రత్నాకర్, రజాక్, మల్లారెడ్డి, జీవన్‌రెడ్డి, అన్నపూర్ణ, వెంకటేశ్వర్‌రెడ్డి, రవీం దర్‌రెడ్డి తదితరులున్నారు.

తెలుగునాడు కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా సిద్దిరాములుగౌడ్



దుబ్బాక: సిద్దిపేట జిల్లా తెలుగునాడు కల్లుగీతాకార్మిక సంఘం అధ్యక్షుడిగా దుబ్బాక మండలం ఎనగుర్తి గ్రామానికి చెందిన కొయ్యడసిద్దిరాములుగౌడ్‌ను నియమిస్తున్నట్లు ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు గజేంద్రగౌడ్ ప్రకటించారు. ఈ సందర్భంగా సిద్దిరాములుగౌడ్ మాట్లాడుతూ.. గీతకార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తానన్నారు. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్న జాతీయ అధ్యక్షులు కొయ్యడ స్వామిగౌడ్, రాష్ట్ర అధ్యక్షులు గజేంద్రగౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

పెద్ద వైద్యం ఇక సిద్ధం

- జిల్లా ఆస్పత్రికి డయాలసిస్ పరికరాలు
- ఆగస్టు 15న ప్రారంభించే అవకాశం
- మంత్రి హరీశ్‌రావు కృషితో ఏర్పాటు
- కిడ్నీ బాధితులకు ఉపశమనం
- సిబ్బందిని నియమించనున్న డిమేడ్ హెల్త్‌కేర్ సంస్థ

సిద్దిపేట కల్చరల్ : దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధితో బాధపడుతూ డయాలసిస్ చేయించుకోడానికి ఇతర ప్రాంతాలకు వెళ్లే వారి కష్టాలు త్వరలోనే తీరనున్నాయి. మంత్రి హరీశ్ చొరవతో సిద్దిపేట జిల్లా ప్రభుత్వాసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు సర్వం సన్నద్ధమైంది. ఇందుకు అనుగుణంగా పనులు శరవేగంగా సాగుతున్నాయి. డియెడ్ హెల్త్‌కేర్, జర్మనీకి చెందిన నీసా కంపెనీ సమన్వయంతో రాష్ట్ర వ్యాప్తంగా 279 బెడ్‌లతో 39 డయాలసిస్ సెంటర్ల ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదించింది. అందులో భాగంగా సిద్దిపేటలో మొదటగా డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించేందుకు వైద్యాధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సిద్దిపేటకు ఇప్పటికే మెడికల్ కళాశాల మంజూరు, వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు, త్వరలోనే 500 పడకల ఆస్పత్రిగా మారనుండటంతో పెద్ద వైద్యం ఇక నుంచి రోగులకు అందుబాటులోకి రానున్నది.


డయాలసిస్ కేంద్రంలో సిద్ధమవుతున్న ఫర్నిచర్

ఆస్పత్రికి చేరిన డయాలసిస్ పరికరాలు

కిడ్నీ వ్యాధిగ్రస్థులకు డయాలసిస్ అందించేందుకుగాను జర్మనీ నుంచి అత్యాధునిక 5 డయాలసిస్ పరికరాలు గురువారం జిల్లా ఆస్పత్రికి చేరాయి. జర్మన్ సాంకేతిక పరిజ్ఞానంతో సింగిల్ మూసెజ్ ఫిల్టర్ డయాలసిస్ మిషన్లు ఇందులో ఉన్నాయి. దీని ద్వారా కార్పొరేట్ కన్నా మెరుగైన వైద్యం అందనుంది. జిల్లా ఆస్పత్రిలోని డయాలసిస్ కేంద్రంలో ఫర్నీచర్, విద్యుత్ తదితర సౌకర్యాల పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ నెల 15న ఈ కేంద్రాన్ని ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

తీరనున్న రోగుల కష్టాలు

కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న రోగులు రక్తాన్ని శుద్ధిచేసుకోవడానికి హైదరాబాద్, కరీంనగర్ ప్రాంతాలకు వెళ్లి రూ.2వేల నుంచి 3వేల వరకు వెచ్చిస్తున్నారు. సిద్దిపేటజిల్లా ఆస్పత్రిలో డయాలసిస్ ఏర్పాటు కానుండటంతో సమయం వృథా కాకుండా ఉచితంగా డయాలసిస్‌ను చేసుకునే అవకాశం మంత్రి కల్పించడంతో రోగులు ఆనందంవ్యక్తం చేస్తున్నారు.


ఆస్పత్రికి చేరిన డయాలసిస్ పరికరాలు

వ్యాధి తీవ్రతను బట్టి వైద్యం అందిస్తాం


- నర్సింహం, సిద్దిపేట జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్



కిడ్నీ వ్యాధిగ్రస్థుల కోసం మంత్రి హరీశ్‌రావు తీసుకున్న చొరవ అభినందనీయం. వ్యాధిగ్రస్థులకు రక్తంలో పేరుకుపోయిన మలినాన్ని శుద్ధి చేయడానికి డయాలసిస్ సెంటర్ ఉపయోగపడుతుంది. వ్యాధి తీవ్రతను బట్టి డయాలసిస్‌ను నిర్వహిస్తాం. ప్రస్తు తం ఆరోగ్యశ్రీ ద్వారా ఇతర ఆస్పత్రులలో వందలాది మంది రోగులు డయాలసిస్ చేయించుకుంటున్నారు.

రెండేళ్ల కృషి ఫలించింది

- హరీశ్‌రావు, మంత్రి



కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వారి ఆరోగ్యాన్ని కాపాడేందుకు డయాలసిస్ కేంద్రాన్ని సిద్దిపేటలో ప్రారంభించేందుకు రెండేళ్లుగా చేస్తున్న కృషిఫలించింది. డయాలసిస్‌కు రోగులు హైదరాబాద్ వెళ్తున్నారు. ప్రయాణ ఖర్చులు, వైద్యఖర్చులు అధికస్థాయికి చేరుకుంటున్నాయి. ఈ విషయం నా దృష్టికి రాగా సిద్దిపేటలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రెండేళ్లుగా పడుతున్న శ్రమకు చివరకు ఏర్పాటుకు సిద్ధమైంది.

అభివృద్ధిలో తెలంగాణ నంబర్‌వన్

- ఉపముఖ్యమంత్రి మహమూద్‌అలీ

చేగుంట: భారతదేశం లో జరుగుతున్న అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రమే నంబర్‌వన్ స్థానంలో ఉందని తెలంగాణ ఉప ముఖ్య మంత్రి మహ మూద్ అలి అన్నారు. నిజా మాబాద్ జిల్లా పోచంపాడ్ గ్రామంలో జరిగిన ముఖ్య మంత్రి కేసీఆర్ బహిరంగ సభ అనంతరం హైదరా బాద్‌కు తిరిగి వెళ్తూ చేగుంట పోలీస్‌స్టేషన్ పరిధిలోని రామాంతపూర్ గ్రామంలో ఆగి విలేకరుల తో మాట్లాడారు. అభివృద్ధి విషయంలో ఏ రాష్ట్రంలో లేనంతగా 21 శాతం అభివృద్ధి రేటుతో ముందున్నామని వెల్లడించారు. రాష్ట్రం ఏర్పడితే అల్లర్లు జరుగుతాయనే అప్పటి ముఖ్యమంత్రులు రాజ శేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి చెప్పినదానికి విరుద్ధంగా సెక్యులర్ స్టేట్‌గా, ఎలాంటి అల్లర్లులేని రాష్ట్రంగా తెలంగాణ ఉందని పేర్కొన్నారు. కరెంటు కోసం రోడ్డెక్కిన రైతులపై ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుర్రాలతో తొక్కించారని, కానీ ఈనాడు రైతులు అడగక ముందే 24 గంటల కరెంటు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని అన్నారు.


మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి మహమూద్‌అలీ, పక్కన ఎమ్మెల్సీ మైనంపల్లి

కేసీఆర్‌లాంటి డైన మిక్ తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉండడం ఇక్కడి ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. ఏ రాష్ట్రమూ అమలు చేయని సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందని దేశం లో ఎక్కడా లేనివిధంగా ఎకరాకు రూ.8 వేల చొప్పున రైతులకు అంద జేస్తున్న ప్రభుత్వం తెలంగాణా యేనన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు పునరుజ్జీవం ద్వారా లక్షల ఎక రాలకు సాగునీరంది తెలంగాణ పలు జిల్లాలు సస్యశ్యామలం కానున్నా యని పేర్కొన్నారు. రెవెన్యూశాఖ పరంగా ఎన్నో సంవత్సరాలుగా మార్పులకు చేర్పులకు నోచుకోని రికార్డు లను ప్రక్షాళన చేయనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 31 నాటికల్లా రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన గ్రామస్థాయి నుంచి చేయనున్నట్లు వెల్లడించారు. తెలంగాణలోని 10,200 గ్రామాల్లో రెవెన్యూ రికార్డులను సరిచేయ నున్నామని, గ్రామస్థాయిలో ఉండే రికార్డు రాష్ట్ర రాజ ధానిలో ఉండే రికార్డుతో సరిపోయే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ వినూత్న కార్యక్రమం చేపట్టాడని, దీని ద్వారా భవిష్యత్తులో ఎలాంటి భూ సమస్యలు రావని పేర్కొన్నారు. చేగుంటకు తొలిసారి వచ్చిన ఉప ముఖ్యమంత్రి మహ మూద్‌అలి, ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంతరావును మైనంపల్లి సేవా సమితి జిల్లా కార్యదర్శి ఉప్పు శ్రీనివాస్, ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడు తొడుపునూరి నగేష్, శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానిం చారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు, స్థానిక నాయకులు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



కరుణించని విద్యుత్ అధికారులు

కనికరించని వానలు

- రైతులకు కలగానే నిరంతర విద్యుత్
- హబ్షీపూర్ సబ్‌స్టేషన్‌లో పాడైన పవర్‌ట్రాన్స్‌ఫార్మర్
- 20 రోజులుగా మరమ్మతుకు నోచుకోని వైనం
- తుకాపూర్, సిద్దిపేట సబ్‌స్టేషన్లకు మళ్లింపు
- విడతల వారీగా సరఫరా..కాలిపోతున్న మోటార్లు
- ముదురుతున్న తుకాలతో రైతన్న ఆందోళన
- కనికరించని వరుణుడు
- ముసురు చినుకులతోనే సరి

దుబ్బాక: జిల్లా అంతటా వర్షాలు కురిస్తే.. దుబ్బాకలో ముసురు చినుకులతో సరిపెట్టి వరుణుడు మబ్బులోనే దాచుకున్నాడు. జిల్లాలో నిరంతర సరఫరాకు సర్కారు వరమిస్తే.. ఇక్కడి అధికారుల నిర్లక్ష్యం రైతన్నకు కన్నీరు మిగిల్చింది. సమయానికి విద్యుత్ సరఫరా లేక, సకాలంలో వానలు కురవక రైతుల పరిస్థితి రెండికి చెడ్డ రేవడిగా మారింది.

వ్యవసాయానికి నిరంతర కరెంటు సరఫరా చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటే దుబ్బాక నియోజకవర్గంలోని విద్యుత్ అధికారుల తీరు రైతులకు శాపంగా మారింది. హబ్షీపూర్ 132 కేవీఏ సబ్‌స్టేషన్ పరిధిలోని ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్ష్యంతో 20 రోజులుగా చెడిపోయిన పవర్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుకు నోచుకోలేదు. ఫలితంగా నియోజకవర్గంలోని దుబ్బాక, మిరుదొడ్డితోపాటు తొగుట మండలంలోని కొన్ని ప్రాంతాల రైతులకు మాత్రం విద్యుత్ నిలిచిపోయింది.

దుబ్బాక మండలం హబ్షీపూర్ గ్రామశివారులో ఉన్న 132 కేవీఏ సబ్‌స్టేషన్ నుంచి దుబ్బాక, మిరుదొడ్డి మండలాలకు సుమారు 22 సబ్‌స్టేషన్లకు విద్యుత్ సరఫరా అవుతోంది. వాటికింద సుమారు 14 వేల మంది రైతులు బోరుమోటార్లతో సాగు చేస్తున్నారు. గత నెల 22న సబ్‌స్టేషన్‌లోని 50వేల కేవీఏ గల రెండు పవర్‌ట్రాన్స్‌ఫార్లలలో ఒకటి పాడైంది. దుబ్బాక మండలంలోని తిమ్మాపూర్ పరిధిలోని కొన్ని గ్రామాలు సిద్దిపేట 132 కేవీఏ సబ్‌స్టేషన్ పరిధిలోకి, మిరుదొడ్డి మండలంలోని గ్రామాలను తోగుట మండలం తుకాపూర్ గ్రామ 132 కేవీఏ సబ్‌స్టేషన్ పరిధిలోకి మళ్లించారు. చిన్నపాటి మరమ్మతుకు ట్రాన్స్‌కో అధికారులు నిర్లక్ష్యం వహించడం వల్ల విడతల వారీగా విద్యుత్ సరఫరా చేసేందుకు డిస్కం అధికారులు పూనుకున్నారు. ఫలితంగా కొన్ని గ్రామాల్లో 7 గంటలు, మరికొన్ని గ్రామాల్లో 12 గంటలు సరఫరా చేస్తున్నారు. కొంత మంది రైతులు తమకు కేవలం 6 గంటల విద్యుత్‌ను మాత్రమే అందిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ విషయమై దుబ్బాక డిస్కం అధికారులను సంప్రదిస్తే సమస్య తీవ్రంగా ఉన్నట్లు అంగీకరిస్తున్నారు. కానీ వివరణ ఇచ్చేందుకు మాత్రం నిరాకరిస్తున్నారు. ఇష్టానుసారంగా విద్యుత్ సరఫరా చేయడంతో బోరుమోటార్లు కాలిపోతున్నాయని, సాగు కోసం ఇప్పటికే అప్పులు చేశామని ఇక మోటార్లు బాగుచేయించాలంటే కష్టంతో కూడుకున్న పని అంటూ రైతులు ఆవేదన చెందుతున్నారు.

కరుణించని వరుణుడు

విద్యుత్‌శాఖ అధికారుల తీరు ఇలా ఉంటే.. వరుణుడు దుబ్బాకపై పగ పట్టినట్టుగా ఉంది ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే. జిల్లాలో అంతటా విస్తారంగా కురిస్తే దుబ్బాకలో రెండురోజుల క్రితం 7.7 మిల్లీమీటర్లు మాత్రమే కురిసింది. ఆశగా నాట్లు వేసిన రైతులు పొలాలు ఎండుతుంటే తల్లడిల్లుతున్నారు. మొక్కజొన్న కూడా పూర్తిగా చెడిపోయింది. మిగితా వర్షాధారిత పంటలు కూడా ఎండుమొహం పడుతున్నాయి. అటు విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం.. ఇటు వరుణుడి కోసం నిరీక్షణ ఫలితంగా అన్నదాతలకు మాత్రం కష్టాలు తప్పడం లేదు.



ఎండుతున్న వరినాట్లు

అగ్రిమెంట్ ఉండాల్సిందే

- నూతన భవనాలకు 'అఫిడవిట్' పత్రం సమర్పిస్తేనే మున్సిపాలిటీ నుంచి అనుమతి
- నిర్మాణాల్లో తేడాలొస్తే చర్యలు తీసుకునేలా అంగీకారం
- ఈ నెల నుంచే అమలుకు శ్రీకారం
- 'కామన్ అండర్ టేకింగ్' విధానంతో గుబులు

సిద్ది పేట మునిసిపాలిటీ : "కొత్త ఇల్లు కానీ కమర్షియల్ కాంప్లెక్స్‌కానీ కట్టాలనుకుంటున్నారా? ఎప్పటిలాగానే బిల్డింగ్ ప్లాన్, కట్టుకునేందుకు మరో ప్లాన్ గీయిస్తున్నారా...? ఆగండాగండి. ఎందుకంటే మీరు అలా చేయడం ఇక కుదరదు". ఎందుకంటే పురపాలకశాఖ ఓ కొత్త అస్త్రాన్ని తీసుకొచ్చింది. అదే 'కామన్ అండర్ టేకింగ్' అఫిడవిట్. అంటే మనం నిర్మిస్తున్న ఇల్లు, కమర్షియల్ కాంప్లెక్స్‌లు పురపాలక శాఖ నిబంధనల మేరకే కట్టుకుంటామని లేదంటే దానిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకునే అధికారం పురపాలక అధికారులకు ఇస్తున్నామని మనమే ఒప్పుకుంటూ రాసి ఇచ్చే అంగీకార పత్రమే కామన్ అండర్ టేకింగ్ అఫిడవిట్. జీవో నెంబర్ 168 ప్రకారం ఇకనుంచి నిర్మించే భవనాలకు ఇది వర్తిస్తుంది.



కామన్ అండర్ టేకింగ్?

స్థల యజమానులు, బిల్డింగ్ ఆర్కిటెక్చర్, లైసెన్స్‌డ్ ఇంజనీర్, బిల్డర్ ఇలా అందరూ కలిసి పురపాలక సంఘం కమిషనర్‌కు "మేము మునిసిపల్‌శాఖ అనుమతికి అనుగుణంగా, నిబంధనలు అతిక్రమించకుండా నిర్ధేశించిన క్వాలిటీ ప్రకారం నిర్మాణం చేపడతాం. ఒకవేళ నిబంధనల మేరకు నిర్మించకుంటే భవిష్యత్‌లో అధికారులు తీసుకునే ఎలాంటి చట్టప్రకార చర్యలకైనా మేము అంగీకరిస్తాం" అని జాయింట్‌గా ఇచ్చే అంగీకారపత్రం. ఈ విధంగా అండర్ టేకింగ్ ఇచ్చిపూర్తయిన నిర్మాణాలకే మునిసిపల్ వారు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇస్తారు.



నిర్మాణంలో ఉన్న భవనం

గతంలోని విధానం

ఇప్పటి వరకు భవనాలు నిర్మించే యజమానులు రెండు రకాల నక్షాలు గీయించేవారు. ఒకటి మున్సిపల్‌లో అనుమతి కోసం నిబంధనల మేరకు తీసుకునేవారు. కానీ నిర్మించేందుకు మాత్రం తమ ఇష్టారీతిగా నక్షా తీసుకునే విషయం అందరికీ తెలిసిందే. అలాచేసినా తమకేం కాదని, ఒకవేళ అధికారులు వచ్చినా నిర్మాణం పూర్తయ్యాక ఏమి అనరని వారిభావన. అక్రమనిర్మాణాలపై స్వీయ బాధ్యత లేకపోవడమే ప్రధాన కారణం. భవన నిర్మాణాలను కేవలం పట్టణ ప్రణాళిక అధికారులకే బాధ్యత ఉండేది. చూసీచూడనట్లు వదిలేయడం, ఇతర త్రా కారణాల వల్ల కూడా ఎక్కువ శాతం నిర్మాణా లు నిబంధనలకు విరుద్ధంగా ఉండేవి. ఎవరైనా ఫిర్యాదు చేస్తే తప్ప వాటిపై చర్యలు తీసుకునేది శూన్యం.

ఇవీ అండర్ టేకింగ్‌లోని ముఖ్య నిబంధనలు

- ఎలాంటి నష్టపరిహారం ఆశించకుండా రోడ్డు సెట్‌బ్యాక్ నిబంధనల మేరకు నిర్మించడం.
- ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ లేకుండా కిరాయి ఇవ్వడం, అమ్మడం లాంటివి చెల్లవు
- కనీసం మూడేళ్లు చెల్లుబాటు అయ్యే బిల్డింగ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోవడం.
- బాల్కనీ, మెట్ల కింద ఎలాంటి కట్టడాలూ నిర్మించకూడదు. ఒకవేళ ఉంటే నోటీసులు ఇవ్వకుండానే తొలగించే అధికారం ఉంటుంది.
- తీసుకున్న అనుమతులకంటే ఎక్కువ నిర్మాణాలు చేయకూడదు.
- ఇంకుడు గుంతలు తప్పనిసరిగా నిర్మించాలి.

ఇబ్బందులు... సమస్యలు

నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టడం వల్ల క్షేత్రస్థాయిలో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సెట్‌బ్యాక్‌లు లేకపోవడం వల్ల కాలానుగుణంగా పెరిగే రద్దీకి రహదారులుసరిపోవడం లేదు. అగ్ని ప్రమాదాల్లాంటివి సంభవిస్తే ప్రాణనష్టం వాటిల్లుతుంది. కొన్ని అపార్ట్‌మెంట్లలో సెల్లార్లు, అదనపు అంతస్తుల నిర్మాణం నిబంధనలకు విరుద్ధంగా యజమానులు కట్టేస్తున్నారు. అలాంటి వాటిల్లో ప్లాట్లు కొనుగోలు చేసిన ఎలాంటి చట్టపరమైన రక్షణ లభించదు. అవి చట్ట ప్రకారం ఎక్కడ కూడా చెల్లుబాటు కావు. తెలియక కొన్న వారికి తదనంతరం తీవ్ర ఇబ్బందులు ఎదురవడం ఖాయం.

గందరగోళంగా పట్టణ ప్రణాళిక విభాగం

పురపాలక సంఘంలోని అన్ని విభాగాల్లోకెల్లా పట్టణ ప్రణాళిక విభాగమే గందరగోళానికి మారుపేరులా నిలిచింది. ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణం. నిబంధనలను అమలు చేసేందుకు అధికారులు యత్నించినా ఎవరో ఒకరి జోక్యంతో అది సాధ్యపడకపోవడంతో క్షేత్రస్థాయిలో గందరగోళానికి కారణమవుతోంది. నిర్మాణ దారులకు బాధ్యత లేకపోవడం, అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టారీతిన నిర్మాణాలు ఏర్పడుతున్నాయి.

ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ప్రాధాన్యం

ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ రావడం ఇప్పటి నుంచి సులభతరం కాదు. ప్రతి నిర్మాణం నిబంధనలకు అనుగుణంగా ఉంటేనే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇస్తారు. నిర్మాణానికి సంబంధించి ఎల్‌టీపీలు, యజమానులకే బాధ్యత ఉంటుంది. నిర్మాణం పూర్తయ్యాక నిబంధనలకు విరుద్ధంగా ఉంటే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇవ్వరు. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ లేని నిర్మాణాలకు విద్యుత్ సౌకర్యం, మంచినీటి సౌకర్యం మొదలగు మౌళిక సదుపాయాలు కూడా నిలిపేస్తారు. ఇకనుంచి యజమానులు అనుమతి ఏ విధంగా తీసుకుంటే అలాగే నిర్మించుకోవాల్సి ఉంటుంది. అలాగే క్రయవిక్రయాలు కాని, లోన్లు వంటివి కూడా లభించవు

నిర్మాణదారులదే పూర్తి బాధ్యత

- స్వామి నాయక్, టీపీవో , సిద్ది పేట



కొత్తగా నిర్మించే ఇళ్లకు, కమర్షియల్ బిల్డింగ్‌లకు ఇకనుంచి 'కామన్ అండర్ టేకింగ్ అఫిడవిట్' తప్పనిసరి. అప్లికేషన్ సమయంలోనే దీనిని తీసుకుంటాం. నిబంధనలకు విరుద్ధంగా ఉంటే నోటీసులు ఇవ్వకుండానే కూల్చేసే అంగీకారాన్ని యజమానులే ఒప్పుకొని అఫిడవిట్ ఇస్తారు. కావున యజమానులకు, ఎల్‌టీపీలకు, బిల్డర్‌లకే నిర్మాణాలపై పూర్తి బాధ్యత ఉంటుంది.

ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వం

- ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి
- పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయాలి
- తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్‌అర్బన్: ప్రాజెక్టుల రీడిజైనింగ్ పేరుతో ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. గజ్వేల్‌లోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టీఆర్ఎస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ప్రథమ ప్రాధాన్యతగా పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసి, ప్రాజెక్టుల కింద రైతులకు నీరందించాలన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో కర్ణాటక ప్రభుత్వం బాబ్లీ ప్రాజెక్టు ఎత్తు పెంచుతుంటే టీడీపీ పోరాడిందని గుర్తుచేశారు. బాబ్లీ ప్రాజెక్టు ఎత్తు పెంచితే తెలంగాణకు నీరురావని పోరాడిన చరిత్ర తెలుగుదేశం పార్టీకి ఉందన్నారు.పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయాలన్నారు. 2019 ఎన్నికలు సమీపిస్తున్నా దరిమెలా ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, అందులో భాగంగానే కాళేశ్వరం ప్రాజెక్టుకు టెండర్లు పిలిచి తమకు ఓట్లు వేస్తేనే ఈ ప్రాజెక్టులు పూర్తవుతాయని చెప్పేందుకు యత్నిస్తున్నారన్నారు. రూ. 6లక్షల కోట్లు ఖర్చు చేస్తే ఎక్కడా ఏ అభివృద్ధి జరిగినట్లు కనిపించడంలేదన్నారు. లక్ష కోట్ల అప్పుతో బంగారు తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చారని ఆరోపించారు. ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టు పునరుజ్జీవం పేరుతో ప్రజలను సీఎం మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఆయన వెంట కౌన్సిలర్ ఆర్‌కే శ్రీనివాస్, నాయకులు పరచూరి రాజు, కైలాస మహిపాల్, ఇటిక్యాల శేఖర్, స్వామి, మథీన్ తదితరులు ఉన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలి

- జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా వైద్యులు

దుబ్బాక: నులి పురుగుల నివారణ జాతీయ దినోత్సవం సందర్భంగా గురువారం అన్ని మండలాల్లో పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీచేశారు. దుబ్బాక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నివారణ మాత్రలను వేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రాజుబాయ్, ఉపాధ్యాయులు రాంరెడ్డి, అనిల్, జనార్దన్, సంతోషి, ఏఎన్ఎం బాల్‌నర్సవ్వ, ఆశా వర్కర్లు స్వరూప, సంతోషి పాల్గొన్నారు.

చేర్యాలలో

చేర్యాల: చేర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ జి.సర్వేశ్వర్‌రెడ్డి విద్యార్థులకు నివారణ మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి శ్రీధర్, లెక్చరర్లు రవి, విద్యాసాగర్, శ్యామ్‌సుందర్, పర్శరాములు, స్వప్న, కవిత, ఆదిలక్ష్మి, సిబ్బంది మనోహర్ పాల్గొన్నారు.

కొమురవెల్లిలో

కొమురవెల్లి మండలంలోని అయినాపూర్ జడ్పీఎస్ఎస్‌లో సర్పంచ్ విజేందర్ విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. కొమురవెల్లి జడ్పీఎస్ఎస్‌లో పీహెచ్‌సీ వైద్యాధికారి స్వప్నిక మాత్రలను పంపిణీ చేశారు.

మిరుదొడ్డిలో

మిరుదొడ్డి: భూంపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి అరుణ్‌కుమార్ ఖాజీపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నివారణ మాత్రలను వేశారు. భూంపల్లి, మిరుదొడ్డి పీహెచ్‌సీల పరిధిలోని గ్రామాల్లో నివారణ మాత్రలను వేశారు. కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటయ్య, సిబ్బంది కిరణ్, ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

తొగుటలో

తొగుట: వెంకట్రావుపేట అంగన్‌వాడీ కేంద్రంలో నివారణ మాత్రలు సర్పంచ్ అంజమ్మ పంపిణీచేశారు. కార్యక్రమంలో హెచ్ఎం మధు, ఏఎన్ఎం స్వరూప, అంగన్‌వాడీలు జ్యోతి, స్వప్న, వీణ, ఆశావర్కర్లు భాగ్య, యాదమ్మ, వినోద పాల్గొన్నారు.





ఖాజీపూర్ పాఠశాలలో విద్యార్థులకు మాత్రలను వేస్తున్న డాక్టర్ అరుణ్‌కుమార్, చేర్యాల ప్రభుత్వ కాలేజీ విద్యార్థులకు మాత్రలు అందజేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ సర్వేశ్వర్‌రెడ్డి

పోచంపాడ్‌కు టీఆర్ఎస్ నాయకులు



చేర్యాలలో నినాదాలు చేస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి, నాయకులు

చేర్యాల టౌన్: శ్రీరాంసాగర్ పునరుజ్జీవ సభకు గురువారం చేర్యాల, కొమురవెల్లి మండలాల టీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. గ్రామాల నుంచి చేర్యాలకు చేరుకున్నా వాహనాలను పాత బస్టాండు వద్ద జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. జనగామ మున్సిపల్ చైర్మన్ ప్రేమలతారెడ్డి, చేర్యాల ఎంపీపీ శ్రీధర్, మద్దూరు ఎంపీపీ మాధవి, ఎంపీటీసీ మహిపాల్‌రెడ్డి, సర్పంచ్ ఎల్లారెడ్డి, ఉప సర్పంచ్ కొండయ్య, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి అయిలయ్య, సమాచార అధికార ప్రతినిధి ఆగంరెడ్డి, పట్టణాధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, నాయకులు మల్లేశం, రామచంద్రం, పడిగన్నగారి మల్లేశం, బాల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, చంటి, రాజు తరలివెళ్లారు.

బీజేపీని బూత్‌స్థాయిలో బలోపేతం చేయాలి

- రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆకుల రాజయ్య



దుబ్బాకలో మాట్లాడుతున్న ఆకులరాజయ్య

దుబ్బాక: బూత్‌స్థాయిలో పార్టీని బలోపేతానికి కార్యకర్తలు కృషిచేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆకుల రాజయ్య సూచించారు. గురువారం దుబ్బాక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో మండల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలన్నారు. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలను పార్టీ తప్పకుండా గుర్తిస్తుందని ఆయన వివరించారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్ల రాజు, దుబ్బాక మండల, నగరపంచాయతీ అధ్యక్షులు అనిల్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి, నాయకులు వంశీకృష్ణగౌడ్, ప్రవీణ్, రమేష్‌రెడ్డి, రమేష్, బోయ రాజశేఖర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం



సభ్యత్వ నమోదులో ఇంద్రసేనారెడ్డి, ఉపాధ్యాయులు

చేర్యాల: గురువారం చేర్యాలలో పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి నిర్వహించారు. కార్యక్రమంలో చేర్యాల మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, నాయకులు వెంకటరాజ్యం, రంగారావు, నవీన్ పాల్గొన్నారు.

'వడగండ్ల బాధితులకు పరిహారమివ్వాలి'

చేర్యాల: వడగండ్ల బాధితులకు ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని వైసీపీ జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్ కోరారు. గురువారం చేర్యాలలో ఆయన మాట్లాడారు. గత రబీ సీజన్‌లో వడగండ్లతో పంటలు కోల్పోయిన రైతాంగాన్ని ఆదుకుంటామని ప్రకటించిన ప్రభుత్వం ఇంతవరకూ పరిహారం అందించకపోవడం బాధాకరమన్నారు. ఆయన వెంట శంకరాచారి, అశోక్, దుర్గాప్రసాద్ తదితరులున్నారు.

పథకాల అమలులో ప్రభుత్వం విఫలం

- బీజేపీ జిల్లా ఇన్‌చార్జి పాపారావు

చేర్యాల: సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, సిద్దిపేట జిల్లా ఇన్‌చార్జి పాపారావు అన్నారు. మండలంలోని తాడూరు గ్రామంలో గురువారం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్ రూం ఇళ్లు, లక్ష ఉద్యోగాలు తదితర హామీలు ప్రకటనలకే పరిమితమయ్యాయన్నారు. బ్యాంకు రుణాలు రీ-షెడ్యూల్ చేయకపోవడంతో రైతులు పెట్టుబడులకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులను రాష్ట్రం మళ్లించిందని విమర్శించారు. సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శశిధర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు భిక్షపతి, మండలాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, నాయకులు లింగం, బావనరుషి, పాండు, హనుమంతరెడ్డి, శ్రీనివాస్, వెంకటేశ్, అజీమ్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.



తాడూరులో మాట్లాడుతున్న పాపారావు

కొమురవెల్లిలో

కొమురవెల్లిలో పార్టీ మండలాధ్యక్షుడు లక్ష్మారెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో పాపారావు మాట్లాడారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. సమావేశంలో మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జయలక్ష్మి, నాయకులు మోహన్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, నర్సింహులు, భిక్షపతి, స్వామి, బచ్చల నర్సింహులు పాల్గొన్నారు.

ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

- టీపీయూఎస్, టీపీటీఎఫ్ నాయకులు

దుబ్బాక: రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ పింఛన్ విధానాన్ని రద్దు చేసి, పాత విధానాన్నే కొనసాగించాలని టీపీయూఎస్ (తపస్) జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం దుబ్బాకలో తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవేందర్‌రావు, కార్యదర్శి బాలకిషన్, మండల అధ్యక్ష, కార్యదర్శులు కుమారస్వామి, శ్రీనివాస్, నవీన్‌రాజ్, చంద్రమౌళి, యాదయ్య, రాజేశం, సురేష్, బాస్కర్ పాల్గొన్నారు.

మిరుదొడ్డిలో

మిరుదొడ్డి: కంట్రిబ్యూటరీ పింఛన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో గురువారం మిరుదొడ్డిలో ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించి తహసీల్దారు అబ్దుల్ రహమాన్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్, యూఎస్పీఎస్పీ నాయకులు రామచంద్రం, యాదగిరి, శివాజీ, అమరేందర్, శ్రీనివాస్, నాగేందర్, మల్లేశం, జాకీర్, వెంకటనర్సింలు, చంద్రశేఖర్, మహేందర్, ఆంజనేయులు, బాలకృష్ణ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.





దుబ్బాకలో సభ్యత్వ కార్యక్రమంలో నాయకులు, మిరుదొడ్డిలో తహసీల్దారుకు వినతిపత్రాన్నిస్తున్న నాయకులు

ఏబీవీపీ ఆధ్వర్యంలో కళాశాలల బంద్

చేర్యాల: కలెక్టరేట్ ముట్టడిలో ఏబీవీపీ నాయకుల అరెస్ట్‌ను ఖండిస్తూ గురువారం చేర్యాలలో నాయకులు కళాశాలల బంద్ చేయించారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కటకం అమరేందర్ మాట్లాడుతూ, ప్రభుత్వం కార్పొరేట్ విద్యారంగాన్ని ప్రోత్సహిస్తున్నదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న 30యాక్ట్‌ను ఉపసంహరించుకొని, పెండింగ్‌లో ఉన్న రూ.1700కోట్ల స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దొమ్మాట చంద్రకాంత్, శ్రీకాంత్, కళ్యాణం ధనుంజయ్, రాజు, నవీన్, కరుణాకర్ పాల్గొన్నారు.

పిల్లల ఎదుగుదల పరిశీలనపై అవగాహన

మిరుదొడ్డి: మిరుదొడ్డి మండలం భూంపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్(2)లో గురువారం పిల్లల తల్లితండ్రులకు పిల్లల ఎదుగుదల పరిశీలనపై అంగన్‌వాడీ కార్యకర్త భూలక్ష్మీ అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని చిన్నపిల్లలకు అందిస్తే మానసిక ఎదుగుదల ఉంటుందని ఆమె అన్నారు. కాగా, కేంద్రంలో విద్యార్థులకు సులభ రీతిలో కార్డుల ద్వారా అక్షర మాల నేర్పిస్తున్నామన్నారు.

'సమస్యలను పరిష్కరించుకోండి'

తొగుట: భూ సమస్యలను గ్రామ సభల్లో రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని తొగుట తహసీల్దారు శ్రీనివాస్‌రావు రైతులకు సూచించారు. గురువారం తుక్కాపూర్, బండారుపల్లి, పెద్దమసాన్‌పల్లి, చందాపూర్‌లలో నిర్వహించిన గ్రామ సభల్లో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కృష్ణ, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఈ-పాస్ విధానంలో వినియోగదాలకు రేషన్

తొగుట: మండలంలోని ఎల్లారెడ్డిపేట గ్రామంలో ఈ-పాస్ విధానం ద్వారా రేషన్ సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని తహసీల్దారు శ్రీనివాస్ రావు గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్ఐ కృష్ణ, గ్రామ సర్పంచ్ అనిత పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక మాత్రలతో సంపూర్ణ ఆరోగ్యం

● నులి పురుగుల నిర్మూలన దినోత్సవంలో అధికారులు, వైద్యులు

సిద్దిపేట రూరల్: ముందస్తుగా వ్యాధి నిరోధక మాత్రలు వేసుకోవడంతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల రీజినల్ కో-ఆర్డినేటర్ ఆర్ ప్రశాంతి అన్నారు. నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం సిద్దిపేట మండలం మిట్టపల్లి బాలికల గురుకులంలో విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలను ఆమె పంపిణీచేసి మాట్లాడారు. కార్యక్రమంలో హెల్త్ సుపర్‌వైజర్ స్వప్న, మిట్టపల్లి ఏఎన్ఎం అనురాధ, హెల్త్ అసిస్టెంట్ నాగేందర్ పాల్గొన్నారు.

పుల్లూరు పీహెచ్‌సీ పరిధిలో

పుల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంపత్ ఆధ్వర్యంలో గురువారం మండల వ్యాప్తంగా నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీచేశారు. నులి పురుగులు చేరడంతో పిల్లలు తరచూ కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు, ఆకలి మందగింపుతో బాధపడుతారని సంపత్ వివరించారు. పీహెచ్‌సీ పరిధిలో 6,500 మందికి, నారాయణరావుపేట పీహెచ్‌సీ పరిధిలో 4,696 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు.





మిట్టపల్లి, సిద్దిపేట పాఠశాలల్లో నులి పురుగుల నివారణ మాత్రలు వేస్తున్న ప్రశాంతి, ప్రవీణ్‌చందర్

చేతులు శుభ్రంగా కడగాలి

సిద్దిపేట కల్చరల్: ప్రతి ఒక్కరూ భోజనానికి ముందు చేతులు శుభ్రంగా కడగాలని సిద్దిపేట జిల్లా డీఎం అండ్ హెచ్‌వో ప్రవీణ్‌చందర్ సూచించారు. సిద్దిపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆయన నివారణ మాత్రలు పంపిణీ చేసి మాట్లాడారు. గురువారం మాత్రలు వేయించుకోని వారికి 23న తిరిగి వేస్తామని చెప్పారు. కార్యక్రమంలో విద్యాశాఖ ఏడీ సుబ్బారావు, స్త్రీ శిశు సంక్షేమ అధికారి స్వప్న, డెమో నర్సింహ, జిల్లా ఎన్‌డీడీ అధికారి ప్రభాకర్, కౌన్సిలర్ మోయిజ్, హెచ్ఎం రమేశ్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నర్మేట కస్తూర్బా పాఠశాలలో వేస్తున్న ఎంఈవో దేశీరెడ్డి

నంగునూరులో

నంగునూరు: రాజగోపాల్‌పేట పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో 7,568 మందికి అల్బెండజోన్ మాత్రలు పంపిణీ చేశారు. నంగునూరు జూనియర్ కళాశాల, కస్తూర్బా పాఠశాలల్లో మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఈవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈవో దేశీరెడ్డి. పీహెచ్ఎన్ సుందని, పాల్గొన్నారు.

'నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలి'



మొక్కను నాటుతున్న మునిసిపల్ ఛైర్మన్ రాజనర్సు

సిద్దిపేట కల్చరల్: హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించాలని సిద్దిపేట మునిసిపల్ ఛైర్మన్ రాజనర్సు సూచించారు. గురువారం సిద్దిపేట బాలసదనంలో కౌన్సిలర్ జావీదతో కలిసి ఆయన మొక్కలను నాటి మాట్లాడారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకుడు మల్లికార్జున్, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి స్వప్న, డీసీపీవో భాస్కర్, సీడీపీవోఎస్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

'భూ నిర్వాసితులకు ఉద్యోగ అవకాశమివ్వాలి'

సిద్దిపేట అర్బన్: సుజల స్రవంతి మంచి నీటి ప్రాజెక్టులో భాగంగా భూములు కోల్పోయిన రైతుల కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్‌చేస్తూ మల్లారం 'చే'యూత్ కమిటీ సభ్యులు గురువారం కలెక్టరేట్‌లో వినతిపత్రాన్ని సమర్పించారు. వంద కుటుంబాల నుంచి 220 ఎకరాల భూమిని ప్రాజెక్టు నిర్మాణం పేరిట సేకరించారని వారు పేర్కొన్నారు. భూములు కోల్పోయిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పిన మంత్రి ఇంతవరకు ఒక్కరికీ కూడా అవకాశం కల్పించలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి భూములు కోల్పోయిన వారికి ఉద్యోగ అవకాశం కల్పించాల 'చే'యూత్ నాయకులు ఎల్లయ్య, తిరుపతి, శ్రీనాథ్, రాజు, అజయ్, సాయి, దేవేందర్ కోరారు.



వినతిపత్రాన్నిస్తున్న నాయకులు

బ్యాంకులకు వరుస సెలవులు

సిద్దిపేట మున్సిపాలిటీ: ఈనెల 12, 13, 14, 15 తేదీల్లో వరుసగా 4 రోజుల పాటు, 25, 26, 27 తేదీల్లో మూడు రోజుల పాటు వరుస సెలవులు వస్తున్నాయి. వరుస సెలవులు వస్తున్నందున వినియోగదారులు వాటకనుగుణంగా బ్యాంకు పనులను రూపొందించుకోవాలి.

'వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి'

సిద్దిపేట అర్బన్: ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి అమోదింపజేయాలని డిమాండ్ చేస్తూ గురువారం సిద్దిపేటలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాత బస్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి అనంతరం వినతిపత్రాన్ని కలెక్టరేట్‌లో సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి జంగయ్య మాట్లాడుతూ, వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని పది రోజులుగా దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం నుంచి స్పందన కరువైందన్నారు. కార్యక్రమంలో నాయకులు బాబు, శ్రీనివాస్, బాబు, పర్శరాములు పాల్గొన్నారు.

ఇబ్రహీంపూర్‌లో సర్పంచులు

సిద్దిపేట రూరల్: సిద్దిపేట మండలం ఇబ్రహీంపూర్ గ్రామాన్ని గురువారం నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం సర్పంచులు సందర్శించారు. ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల నిర్మాణం, వినియోగం, మొక్కల పెంపకం, చెత్త సేకరణ, డంప్ యార్డు నిర్మాణం తదితర పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ వారికి గ్రామాభివృద్ధిని వివరించారు.

తిమ్మాయిపల్లిలో వైద్య శిబిరం

నంగునూరు: గురవారం నంగునూరు మండలం తిమ్మాయిపల్లిలో బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 'బాలవికాస'ను ఎంపీపీ శ్రీకాంత్ రెడ్డి అభినందించారు. శ్రీమంజునాధ్, నవ్య ఆసుపత్రి డాక్టర్లచే శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్సింలు, వైస్ ఎంపీపీ నర్సింలుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

టీచర్స్‌కు శాపంగా నూతన పింఛన్ విధానం

● ఉపాధ్యాయ సంఘాల నాయకులు

సిద్దిపేట కల్చరల్: రాష్ట్రంలోని ఉపాధ్యాయ, ఉద్యోగులకు శాపంగా మారిన నూతన పింఛన్ విధానాన్ని రద్దుచేసి పాత విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్‌చేస్తూ గురువారం ఉపాధ్యాయ సంఘాల నాయకులు సిద్దిపేట తహసీల్దారు కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తంచేసి తహసీల్దార్ పరమేశ్వర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో టీపీటీఎస్ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, కార్యదర్శి యాదగిరి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, సత్యనారాయణ, నగేశ్, ఉదయశ్రీ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ ఉద్యోగి హక్కు

నంగునూరు: పింఛన్ ఉద్యోగి హక్కు అని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా నాయకులు తిరుపతిరెడ్డి, యాదగిరి అన్నారు. గురువారం పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్‌చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు తహసీల్దారు విజయభాస్కర్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు నర్సింలు, సురేందర్‌రెడ్డి, పద్మారెడ్డి, నరేష్, రాజయ్య, నరేశ్‌కుమార్, బాలకిషన్, మల్లారెడ్డి, రవికిరణ్, గోవర్ధన్, మహేశ్వరి, సుకన్య, హైమావతి, సురేఖ తదితరులు పాల్గొన్నారు.



సిద్దిపేట తహసీల్దార్‌కు వినతిపత్రాన్నిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలి

● ఏబీవీపీ బంద్ కార్యక్రమంలో నాయకులు

సిద్దిపేట మున్సిపాలిటీ: ఏబీవీపీ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం పట్టణంలోని అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలను నాయకులు బంద్ చేయించారు. అనంతరం ఏబీవీపీ జిల్లా కన్వీనర్ వేముల భరత్ చంద్ర మాట్లాడుతూ, ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవటంతో విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారన్నారు. బంద్ కార్యక్రమంలో గిరీష్, తిరుమలేష్, నవీన్‌రెడ్డి, సంపత్, రాము, భరత్, లింగం, క్రిష్ణ, నరేష్, సాయిక్రిష్ణ పాల్గొన్నారు.

నంగునూరులో

నంగునూరు: ఏబీవీపీ ఆధ్వర్యంలో నంగునూరు జూనియర్ కళాశాలలను బంద్‌చేయించారు. చలో కలెక్టనేట్‌లో ఏబీవీపీ కార్యకర్తలపై పోలీసుల లాఠీచార్జ్ అమానుషమని నాయకులు నరేష్, కార్తీక్, సంపత్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, కిరణ్, సాయిచంద్ తదితరులు పాల్గొన్నారు.



నంగునూరులో తరగతులను బహిష్కరించిన విద్యార్థులు

విద్యార్థులకు ఏకరూప దుస్తులు

సిద్దిపేట రూరల్: మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి గురువారం ఇర్కోడు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎంపీడీవో సమ్మిరెడ్డితో కలిసి ఏకరూప దుస్తులు పంపిణీచేశారు. కార్యక్రమంలో ఈజీఎస్ఏపీవో నర్సింగరావు పాల్గొన్నారు.



దుస్తులను పంపిణీచేస్తున్న రవీందర్‌రెడ్డి

'సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం'



సమావేశంలో మాట్లాడుతున్న కోట రమేశ్

సిద్దిపేట అర్బన్: విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కోట రమేశ్ విమర్శించారు. గురువారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరిలో ఆయన మాట్లాడారు. విద్యార్థి ఉద్యమాలతోనే రాష్ట్రం సిద్ధించిన సంగతి ప్రభుత్వం మరిచిపోయిందన్నారు. సమస్యలను పరిష్కరించాలని కోరిన విద్యార్థులపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నదన్నారు. కేజీ టు పీజీ ఉచిత విద్య హామీని నెరవేర్చి పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్ విడుదలచేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి, నాయకులు అరవింద్, ప్రవీణ్, షాధిన్, భరత్, ప్రశాంత్ కోరారు.

'విద్యారంగంపై వ్యతిరేకతను విడనాడాలి'

సిద్దిపేట అర్బన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంపై వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని, వాటిని విడనాడలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మన్నె కుమార్ అన్నారు. గురువారం ఎడ్ల గురునారెడ్డి భవన్‌లో పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేటు సంస్థల్లో ఫీజు దోపిడిని అరికట్టి, విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయలన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటుచేయాలన్నారు. హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన ఆహారంమందించాలని కోరారు. సమావేశంలో నాయకులు సుధాకర్, రాజు, నవీన్, రాజారెడ్డి, రాము, అజయ్ తదితరలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మన్నె కుమార్

హుస్నాబాద్ సినిమాలు

వెంకటేశ్వర - జయ జానకి నాయక

కళాశాలల బంద్ విజయవంతం



కోహెడలో తరగతులను బహిష్కరిస్తున్న ఏబీవీపీ నాయకులు

కోహెడ: మండలంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కళాశాలల బంద్ విజయవంతమైంది. కోహెడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, నాగసముద్రాలలోని ఆదర్శ కళాశాల బంద్ చేయించారు. ఏబీవీపీ నియోజకవర్గ బాగ్ కన్వీనర్ సత్యనారాయణరెడ్డి, నాయకలుఉ సాయి కుమార్, అరుణ్, శరత్, అరవింద్, రాకేష్ పాల్గొన్నారు.

బెజ్జంకిలో...

బెజ్జంకి: స్కాలర్‌షిప్, ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని శాంతియుతంగా కలెక్టరేట్ వద్ద నిరసన తెలపడానికి వెళ్లిన విద్యార్థులపై లాఠీచార్జీ చేయడాన్ని నిరసిస్తూ ఏబీవీపీ నాయకులు జెజ్జంకిలో గురువారం ప్రభుత్వ జూనియర్, మోడల్ కళాశాలను బంద్ చేయించారు. విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అలాగే స్కాలర్‌షిప్, ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏబీవీపీ మండల అధ్యక్షుడు వీరేశం, నాయకులు సందీప్, వెంకటేష్, ప్రశాంత్, ప్రవీణ్, సాయి. వెంకటేష్, హరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

శివాజీ విగ్రహానికి క్షీరాభిషేకం

బెజ్జంకి: హైదరాబాద్‌లోని రామాంతపూర్‌లో ఛత్రపతి శివాజీ విగ్రహానికి చెప్పుల దండలు వేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. గురువారం బెజ్జంకిలోని శివాజీ విగ్రహానికి హిందూ అభిమానులు గురువారం క్షీరాభిషేకం చేశారు. హిందూ దేశంలో మహిళలకు రక్షణగా నిలిచి దేశాన్ని రక్షించిన గొప్ప వ్యక్తి శివాజీ మహరాజ్ అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్సయ్య, ఎంపీటీసీ లక్ష్మణ్, నాయకులు రామారావు, అశోక్, నారాయణరెడ్డి, రమేష్, నరేందర్, తిరుపతి, ప్రభాకర్, వెంకటేశం తదితరులున్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

బెజ్జంకి: ద్విచక్ర వాహనం పైనుంచి పడి మహిళ మృతి చెందిన సంఘటన గురువారం మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. గూడెం గ్రామానికి చెందిన అనసూయ(60) కిరాణం దుకాణం నిర్వహిస్తోంది. బుధవారం కిరాణ సామగ్రి కొనుగోలు చేయడానికి బెజ్జంకికి వెళ్లింది. తిరుగు ప్రయాణంలో బస్సుకోసం ఎదురు చూస్తుండగా గూడెంకు చెందిన కనుకయ్య కనిపించాడు. తాను గ్రామానికి వెళుతున్నానని అనసూయను ద్విచక్ర వాహనంపై ఎక్కించుకున్నాడు. బెజ్జంకిలోని ఎస్సీ హాస్టర్ వద్దకు రాగానే అనసూయ ప్రమాదవశాత్తు వాహనం నుంచి జారిపడింది. దీంతో తలకు, చేతికి బలమైన గాయాలయ్యాయి. బాధితురాలిని 108లో సిద్దిపేట ఆస్పత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి మేనల్లుడు సంతోష్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ మల్లేశ్వర్ తెలిపారు.



అక్కన్నపేట మండలం కుందన్‌వానిపల్లిలో గురువారం తీజ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పెళ్లికాని యువతులు, చిన్నారులు ఉత్సాహంగా వేడుకలో పాల్గొన్నారు.

నులిపురుగుల నిర్మూలనతో పిల్లల ఆరోగ్యం సురక్షితం

• డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో ప్రభాకర్

మద్దూరు: నులిపురుగుల నిర్మూలనతో పిల్లల ఆరోగ్యం సురక్షితమని డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో ప్రభాకర్ అన్నారు. జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండలంలోని అన్ని పాఠశాలలు, హాస్టళ్లలో విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ ప్రభాకర్ మాట్లాడుతూ నులిపురుగుల ప్రభావం పిల్లల ఆరోగ్యంపై పడుతుందన్నారు. రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, బలహీనత, ఆందోళన, కడుపునొప్పి, మలంలో రక్తం పడడం లాంటి సమస్యలు కనిపిస్తాయన్నారు. గాగిల్లాపూర్‌లో సర్పంచ్ శ్రీలత ఆధ్వర్యంలో విద్యార్థులకు మాత్రలు వేశారు. వైద్యాధికారి తౌషిక్ అహ్మద్, పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం స్వర్ణకుమార్, హెల్త్ సూపర్‌వైజర్ రాజయ్య, హెచ్‌వీ అన్నాంబిక పాల్గొన్నారు.



మద్దూరులో చిన్నారికి మాత్ర వేస్తున్న వైద్యాధికారి

గురుకుల పాఠశాలలో...

హుస్నాబాద్ రూరల్: పట్టణంలోని గురుకుల పాఠశాల, కళాశాలలో గురువారం విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందు వేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వీరాచారి, ఏఎన్‌ఎం సారమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీకాంత్, ఉపాధ్యాయులు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

అక్కన్నపేట మండలంలో...

అక్కన్న పేట: మండలంలోని పాఠశాలల్లో గురువారం విద్యార్థులకు నూలిపురుగుల నివారణ మాత్రలు వేశారు. ఒకటి నుంచి 19సంవత్సరాల మధ్య ఉన్న విద్యార్థులకు మాత్రలు వేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జహీద్‌సల్మా, ఉపాధ్యాయుడు గుగులోతు తిరుపతి జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జెజ్జంకి మండలంలో...

జెజ్జంకి: బెజ్జంకి, తోటపల్లి పీహెచ్‌సీల ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పిల్లలకు నూలిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు, ఆస్పత్రి సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

కోహెడలో...

కోహెడ: మండలంలో గురువారం చిన్నారులకు నూలిపరుగుల నివారణ మందులు పంపిణీ చేశారు. మండలంలో 7,834 మంది పిల్లలు ఉండగా మొదటి రోజు 7,561 చిన్నారులకు మాత్రలు వేసినట్లు సూపర్‌వైజర్ నరేందర్‌నాయక్ తెలిపారు. మిగిలిన వారికి రెండు రోజుల్లో మాత్రలు వేస్తామన్నారు.

వందశాతం మరుగుదొడ్ల లక్ష్యం పూర్తిచేయాలి

ఎంపీపీ మంగ

హుస్నాబాద్ రూరల్: ఆగస్టు చివరి నాటికి అన్ని గ్రామాల్లో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలని ఎంపీపీ మంగ పేర్కొన్నారు. గురువారం ఎంపీడీవో అశోక్‌రెడ్డి అధ్యక్షతన ఇందిర క్రాంతి పథం భవనంలో ఐకేపీ సిబ్బంది, ఫీల్డ్‌అసిస్టెంట్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో హుస్నాబాద్, అక్కన్నపేట మండలాలను ఆదర్శంగా నిలిపేందుకు అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఐకేపీ కోఆర్డినేటర్, ఏపీఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.



మరుగుదొడ్డి నిర్మాణానికి ముగ్గు పోస్తున్న వేణుమాధవరెడ్డి

ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

కోహెడ: గ్రామంలో ప్రతిఇంటికీ మరుగుదొడ్డి నిర్మించుకోవాలని మండల ప్రత్యేక అధికారి వేణుమాధవరెడ్డి సూచించారు. గురువారం మండలంలోని వరికోలు గ్రామంలో స్వచ్ఛభారత్ మిషన్ వారోత్సవాల్లో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణానికి ముగ్గులు పోశారు. ఈ నెల 15వ తేదీ వరకు స్వచ్ఛభారత్ మిషన్ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎంపీడీవో శ్రీనివాస్, సర్పంచ్ రాజు, పంచాయతీ కార్యదర్శి తిరుపతి పాల్గొన్నారు.

వారోత్సవాలను విజయవంతం చేయాలి

మద్దూరు: ఈ నెల 15వ తేదీ వరకు నిర్వహించనున్న స్వచ్ఛభారత్ మిషన్ వారోత్సవాలను విజయవంతం చేయాలని ఎంపీడీవో రమేష్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని జాగృతి మండల సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం ప్రకాశం అధ్యక్షతన స్వచ్ఛ భారత్ మిషన్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ మల విసర్జన వద్దన్నారు. విద్యార్థులకు గ్రామ, మండల స్థాయిలో వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించాలన్నారు. ఆగస్టు 15 గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానం ఉంటుందన్నారు. కార్యక్ర మంలో ఈవోపీఆర్‌డీ శ్రీనివాసవర్మ, జాగృతి మండల సమాఖ్య అధ్యక్షురాలు తేజస్విని పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హైజంప్ పోటీలకు శనిగరం విద్యార్థిని ఎంపిక

కోహెడ: మండలంలోని శనిగరం హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న శారద ఈనెల 12,13 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైనట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మహమూద్ తెలిపారు. విద్యార్థి ఎంపికపై ఎస్సెమ్సీ ఛైర్మన్ బుచ్చయ్య, పీఈటీ పుష్పలత అభినందించారు.

12నుంచి మండలస్థాయి కబడ్డీ పోటీలు

కోహెడ: భారతీయ జనతా యువమోర్చ ఆధ్వర్యంలో ఈ నెల 12నుంచి 14వ తేదీ వరకు మండలస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షుడు కరుణాకర్‌గౌడ్ తెలిపారు. పండిత్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ జన్మ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 14న కోహెడలో రక్తదానం శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు పేర్ల నమోదుకు సెల్ నంబరు 94942 65039లో సంప్రదించాలని కోరారు.

ఎన్నికల హామీలను నెరవేర్చాలి

అక్కన్న పేట: ఎన్నికల సమయంలో టీఆర్‌ఎస్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్‌బాబు డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అధికారం చేపట్టి దాదాపు నాలుగు సంవత్సరాలు కావాస్తున్నా హామీలను నెరవేర్చడంతో విఫలమయ్యారని ఆరోపించారు. సమావేశంలో ఎంపీటీసీలు భాస్కర్ నాయక్, ఏలేటి స్వామిరెడ్డి, మ్యాక రమేష్ పాల్గొన్నారు.

చెంచల్‌చెర్వుపల్లిలో గడపగడపకూ బీజేపీ

కోహెడ: మండలంలోని చెంచల్‌చెర్వుపల్లిలో గురువారం గడపగడపుకూ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేంద్రం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశం, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, జగన్, రాంచంద్రారెడ్డి, సతీష్, కరుణాకర్, శ్రీనివాస్, సత్యనారాయణరెడ్డి, సంపత్ పాల్గొన్నారు.

సీఎం సభకు తరలిన టీఆర్‌ఎస్ శ్రేణులు



సీఎం సభకు వెళుతున్న టీఆర్‌ఎస్ కార్యకర్తలు

హుస్నాబాద్ రూరల్: పోచంపాడులో గురువారం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవం పథకం శంకుస్థాపనకు మండలం నుంచి టీఆర్‌ఎస్ శ్రేణులు బస్సుల్లో భారీగా వెళ్లారు. కూచనపల్లి నుంచి టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు తరలివెళ్లారు.

చలో పోచంపాడు

బెజ్జంకి: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవం పథకం శంకుస్థాపనకు గురువారం మండలంలోని పలు గ్రామాల నుంచి టీఆర్‌ఎస్ నాయకులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. పోచంపాడుకు వెళ్లిన వారిలో జడ్పీటీసీ తన్నీరు శరత్‌రావు, ఎంపీపీ దామోదర్, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి ఉన్నారు.

పోచంపాడుకు తరలిన నాయకులు

కోహెడ: సీఎం కేసీఆర్ బహిరంగ సభకు మండల నుంచి నాయకులు గురువారం తరలివెళ్లారు. పోచంపాడుకు వెళ్లిన వారిలో ఎంపీపీ స్వామి, జడ్పీటీసీ లక్ష్మణ్, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్, పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీహరి ఉన్నారు.

అక్కన్నపేట నుంచి...

అక్కన్న పేట: పోచంపాడులో సీఎం కేసీఆర్ బహిరం గ సభకు మండలం నుంచి గురువారం టీఆర్‌ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. అంతకపేట, కట్కూర్, రామవరం, గోవర్ధనగిరి, జనగామ, చౌటపల్లి, మల్లంపల్లి, మోత్కులపల్లి, కేశ్వాపూర్ గ్రామాల నుంచి పార్టీ నాయకులు బస్సుల్లో తరలివెళ్లారు.

గజ్వేల్‌లో సినిమాలు

సంతోష్	పిదా
యాదగిరి	నేనే రాజు నేనే మంత్రి తూఫాన్
వెంకటేశ్వర	జయ జానకి నాయక



ఉపాధ్యాయులకు సభ్యత్వ రశీదు అందజేస్తున్న సత్యనారాయణరెడ్డి

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే లక్ష్యం

గజ్వేల్ అర్బన్/రాయపోల్: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే పీఆర్‌టీయూ లక్ష్యమని ఆ యూనియన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి అన్నారు. రాయపోల్ ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా టీచర్లకు 90రోజుల చైల్డ్ కేర్ లీవులు ఇప్పించామని, సీపీఎస్ రద్దు కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో రాయపోల్ మండల అధ్యక్షుడు ముత్యంరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, నాయకులు సుభాష్ రెడ్డి, విశ్వనాథం, రాజు, ప్రేమ్‌కుమార్, రామచంద్రం, కరుణాకర్‌రెడ్డి, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యానికి మించి మొక్కలు నాటుదాం

ములుగు: మండలంలో లక్ష్యానికి మించి మొక్కలు నాటి ఆదర్శంగా నిలుద్దామని జిల్లా పౌరసరఫరాల అధికారి, మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు సూచించారు. గురువారం ఆయన మాట్లాడుతూ మండలంలో ఇప్పటికే దాదాపు 2లక్షల మొక్కలు నాటడం జరిగిందన్నారు. మరిన్ని మొక్కలు నాటేందుకు గుంతలు సిద్ధంగా ఉంచామని, బుధవారం వర్షం పడడంతో పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. మండలంలోని అధికారులతో మొక్కల సంరక్షణపై ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుంటున్నామని, నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కుల సంఘాలు, యువజన సంఘాలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని తెలిపారు. ఈ నెలాఖరులోగా లక్ష్యాన్ని పూర్తి చేసి జిల్లాకే ఆదర్శంగా నిలుపుతామని ఆయన పేర్కొన్నారు.

ఇళ్ల వద్ద పశువైద్యశాల వద్దు

గజ్వేల్ అర్బన్: ఇళ్ల మధ్య పశువైద్యశాల వద్దని, వెంటనే భవన నిర్మాణ పనులను ఆపాలని మండలంలోని కొడకండ్ల గ్రామ దళితులు కోరారు. గురువారం స్థానిక వార్డు సభ్యుడు ఎడ్ల బాబు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మిండె కనకయ్య, నాగ రాజు, వేణు, రవి, సాయికుమార్ విలేకరులతో మాట్లాడారు. ఇళ్ల మధ్యలో పశువైద్యశాల ఉంటే రసాయనాలు, వైద్యశాల వ్యర్థాలతో దుర్వాసన, దోమలు, ఈగలతో అంటువ్యాధులు ప్రబలే అవకాశముందని, అందువల్ల ఆసుపత్రిని గ్రామానికి కొద్ది దూరంలో ఉన్న ప్రభుత్వ భూమిలో నిర్మించాలని కోరారు.

ఇటిక్యాలలో రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన

జగదేవ్‌పూర్: మండలంలోని ఇటిక్యాల గ్రామంలో గురువారం రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ నాగమణి ఆధ్వర్యంలో సిబ్బంది రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో డీటీ యతీశ్, వీఆర్వో కృష్ణ, సర్పంచ్ ఐలయ్య, ఎంపీటీసీ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న తహసీల్దార్ నాగమణి

నులిపురుగులను నివారిద్దాం.. పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుదాం







వర్గల్, జగదేవ్‌పూర్, దుద్దెడ గ్రామాల్లో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేస్తున్న వైద్య సిబ్బంది, అధికారులు

• మండల వైద్యాధికారి మాధవి

వర్గల్: చిన్నారుల్లో నులిపురుగులను నివారించి వారి ఆరోగ్యాన్ని కాపాడుదామని మండల వైద్యాధికారి మాధవి అన్నారు. గురువారం వర్గల్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఒకటి నుంచి 19సంవత్సరాల లోపు పిల్లలు ఆరోగ్యవంతంగా ఉండాలంటే నులిపురుగులను నివారించాలని పేర్కొన్నారు. నులి పురుగులు ఉన్న పిల్లల్లో రక్తహీనత, ఎదుగుదల లేకపోవడం, మలంలో రక్తం పడడం వంటి సమస్యలు ఉంటాయన్నారు. పిల్లల ఆరోగ్యం కోసం పరిశుభ్రమైన నీటిని తాగించడం, చేతులను శుభ్రంగా ఉంచుకోవడం, పరిసరాల శుభ్రత పాటించడం, కాళ్లకు బూట్లు ధరించడం, పండ్లు కూరగాయాలు తినేటప్పుడు శుభ్రమైన నీటితో కడగడం లాంటివి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ రాము, కస్తూర్బా విద్యాలయం ప్రత్యేక అధికారి రాధిక, ఏఎన్ఎం తిరుపతమ్మ పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో...

గజ్వేల్ అర్బన్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ప్రిన్సిపాల్ ప్రమీలరాణి ఆధ్వర్యంలో 452మంది విద్యార్థులకు నలిపురుగుల నివారణ మందు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1-19సంవత్సరాల వయస్సు ఉన్న ప్రతి ఒక్కరికీ నులిపురుగుల నివారణ మాత్రలు వేయాలని సూచించారు.

నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

జగదేవ్‌పూర్: మండలంలోని పాఠశాలల విద్యార్థులకు గురువారం నులిపురుగుల నివారణ మాత్రలు వేసినట్టు ఎంఈవో ఉదయభాస్కర్ తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎంలు శ్రీనివాస్‌రావు, నర్సింహారెడ్డి, నర్సింలు, వైద్య సిబ్బంది జితేందర్‌రెడ్డి, రాజీవ్‌కుమారి, ఉపాధ్యాయులు సుదర్శన్, లలిత పాల్గొన్నారు.

కొండపాక మండలంలో...

కొండపాక: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని పలు గ్రామాల్లో పిల్లలకు మాత్రలు పంపిణీ చేశారు. దుద్దెడలో ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి విద్యార్థులకు మాత్రలు వేశారు. కొండపాక, కుకునూరుపల్లి పీహెచ్‌సీల్లో వైద్య సిబ్బంది మాత్రలు వేశారు. కుకునూరుపల్లి పీహెచ్‌సీ పరిధిలో 5,088 పిల్లలుండగా 4,174 మందికి మాత్రలు వేశారు. డాక్టర్ కృష్ణారావు, హెచ్ఈవో లింగమూర్తి, ఏఎన్ఎం పద్మ, పాల్గొన్నారు.

సీఎం సభకు తరలిన గజ్వేల్ నాయకులు



సీఎం సభకు వెళుతున్న ఆర్టీసీ చైర్మన్ నర్సారెడ్డి తదితరులు

గజ్వేల్ అర్బన్: నిజామాబాద్ జిల్లా పోచంపాడులో ప్రభుత్వం చేపట్టిన ఎస్ఆర్ఎస్పీ పునరుజ్జీవ కార్యక్రమం, బహిరంగ సభకు గజ్వేల్ నాయకులు తరలివెళ్లారు. తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో భారీగా వెళ్లారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణం కోసం చిత్తశుద్ధితో ముందుకు సాగుతోందన్నారు. నాయకులు కృష్ణారెడ్డి, యాదగిరి, సాజిద్, ముత్యాలు, రంగారెడ్డి, రాంచంద్రం, సత్తయ్య, సుల్తాన్, భాస్కర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

జగదేవ్‌పూర్ నుంచి...

జగదేవ్‌పూర్: సీఎం కేసీఆర్ పోచంపాడు బహిరంగ సభకు జగదేవ్‌పూర్ నుంచి పలువురు నాయకులు తరలివెళ్లారు. జడ్పీటీసీ రామచంద్రం, పీఏసీఎస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, సర్పంచ్ కరుణాకర్ ఆధ్వర్యంలో సీఎం సభకు తరలివెళ్లారు.

మర్కుక్ నుంచి...

మర్కుక్: ఎస్సారెస్పీ పునరుజ్జీవ సభకు మర్కుక్ మండలం నుంచి పలువురు నాయకులు గురువారం తరలివెళ్లారు. సీఎం సభకు వెళ్లిన వారిలో నరేశ్, మోహన్, నర్సింలు, నర్సింలు, రామకృష్ణారెడ్డి, జహంగీర్ తదితరులు ఉన్నారు.

కార్తీక్ కుటుంబాన్ని ఆదుకోవాలి

గజ్వేల్ అర్బన్/గజ్వేల్ టౌన్: గజ్వేల్ ఎడ్యుకేషన్ హబ్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విద్యార్థి కార్తీక్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అరవింద్ కోరారు. ఈ మేరకు గురువారం గడ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. శేఖర్, రాహుల్, మహేశ్, రాజు, చింటు, అంజి పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

కొండపాక: మండలంలోని దుద్దెడ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు యూనిఫామ్స్‌ను సర్పంచ్ పెద్దాంకుల శ్రీనివాస్ పంపిణీ చేశారు.

బైండ్ల కులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలి

జగదేవ్‌పూర్: బైండ్ల కులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ బైండ్ల సంక్షేమ సంఘం గజ్వేల్ ఇన్‌చార్జి శివకుమార్ కోరారు. గురువారం మండలంలోని కొండపోచమ్మ ఆలయ ప్రాంగణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తమ కులానికి బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించాన్నారు. రాజు, అనిల్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

ఎంపీపీ రేణుకాయాదగిరి

జగదేవ్‌పూర్: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ఎంపీపీ రేణుకా యాదగిరి అన్నారు. గురువారం మండలంలోని పీర్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు దాతల సహకారంతో టై, బెల్టులు, ఐడీ కార్డులు, బూట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను అన్ని వసతులు ఉంటాయన్నారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులు బోధన చేస్తారని వివరించారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయన్నారు. దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ రాధ రవీందర్‌రెడ్డి, ఎంఈవో ఉదయభాస్కర్‌రెడ్డి, జీహెచ్ఎం కోటేశ్వర్, హెచ్ఎం ప్రవీణ్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ కనకయ్య, వైస్ చైర్మన్ లత, నాయకులు యాదిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, యాదగిరి, ప్రకాశ్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. కాగా జగదేవ్‌పూర్ వస్త్ర వ్యాపారి ధనుంజయ షాలను అందజేయగా, మధ్యాహ్న భోజన నిర్వాహకులు లక్ష్మీ, కళ్యాణి పాఠశాలకు మైక్‌సెట్‌ను అందజేశారు.




విద్యార్థులకు టై, బెల్టులు అందజేస్తున్న ఎంపీపీ

మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు

గజ్వేల్ అర్బన్: విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు సూచించారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం డ్రగ్స్ నిరోధక కమిటీ ఆధ్వర్యంలో ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సదస్సు కన్వీనర్ యమునారాణి, వైస్ ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపకులు యాదగిరి, రమేశ్, శ్రావణి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇప్పటి నుంచి పశువులకూ ఆధార్ నంబర్లు రానున్నాయి. వాటి అడ్రస్ ఆన్‌లైన్‌లో నమోదుకానున్నాయి. వాటి చెవులకు ఓ ట్యాగ్ ఏర్పాటు చేస్తారు. ప్రభుత్వం సబ్సిడీ ద్వారా కొనుగోలు చేసిన ప్రతి పశువు పూర్తి సమాచారం ఇక ఒక్క క్లిక్‌తో తెలుసుకోవచ్చు. పశువుల అక్రమ రవాణాకు చెక్ పెట్టేందుకు ఈ ప్రక్రియ ఎంతోగానూ ఉపయోగపడనుంది.






గోపాలమిత్రలకు ట్యాగ్‌లను అందజేస్తున్న ఉమ్మడి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈవో రాంజీ

పశువులకూ.. ఆధార్ నంబర్

- చెవులకు 12అంకెల నంబర్‌తో పాటు బార్‌కోడ్
- ఆన్‌లైన్‌లో పశువులు, రైతుల వివరాలు
- గోపాలమిత్రలకు ట్యాబ్‌లు పంపిణీ • వారి ఆధ్వర్యంలోనే ట్యాగ్‌ల ఏర్పాటు
- మెసేజ్‌ల ద్వారా ఎప్పటికప్పుడు పశుపోషకులకు సంరక్షణ సమాచారం
- జిల్లాలో పూర్తైన శిక్షణ, ట్యాగ్‌ల ఏర్పాటు ప్రక్రియ త్వరలో ప్రారంభం



గజ్వేల్‌అర్బన్: మారుతున్న కాలానుగుణంగా మనుషులకు మాదిరిగానే పశువులకు సైతం ఆధార్‌ను కేటాయించనున్నారు. ఆధార్ సంఖ్యతో పాటు బార్‌కోడ్, యజమాని ఫోన్ నంబర్‌ను ఆన్‌లైన్‌లో అనుసంధానం చేయడం ద్వారా పశువులకు సంబంధించిన సంరక్షణ వివరాలను మెసేజ్‌ల రూపంలో వస్తాయి. స్వయం ఉపాధికిగాను కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కోట్లాది రూపాయల బడ్జెట్ కేటాయించాయి. ప్రతి ఏడాది ఆవులు, గేదెలు కొనుగోలు చేసి లబ్ధిదారులకు సబ్సిడీపై ఇస్తున్నారు. వాటిని ఆర్థికాభివృద్ధికి ఉపయోగించకుండా చాలా మంది అమ్ముకుంటున్నారు. దీంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతుంది. ఆధార్ నంబర్‌తో పాటు బార్‌కోడ్ ట్యాగ్‌లు ఇవ్వడం వలన లబ్ధిదారుడు పాడిపశువులను అమ్ముకునే అవకాశం లేకపోగా పశుసంపద అక్రమ రవాణా నిరోధించడానికి ఇది దోహదపడుతుంది. ప్రతి పాడిపశువు చెవికి 12అంకెలు కలిగిన బార్‌కోడ్‌ను తగిలించనున్నారు. "ఇన్ఫర్మేషన్ నెట్‌వర్క్ ఫర్ ఎనిమల్ ప్రొడక్ట్" కమిటీ పథకం ద్వారా ఈ ప్రక్రియ అమలు చేయబోతున్నారు. దేశంలో గుజరాత్‌తో పాటు మన రాష్ట్రంలోని నల్లగొండ మదర్ డైయిరీ ద్వారా ఈ ప్రక్రియను ఇప్పటికే పూర్తి చేశారు. ఇందుకోసం గ్రామంలో పాడిపశువులకు సంబంధించిన సమాచారం సేకరించి కేంద్రప్రభుత్వ వెబ్‌సైట్‌లో నిక్షిప్తం చేయనున్నారు.

ఆధార్‌తో అనేక ప్రయోజనాలు

పాడిపశువులకు ఆధార్ కేటాయించడం ద్వారా వాటి సమాచారం తెలుసుకునేందుకు అవకాశం ఉంటుంది. కేంద్రప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో 2012పశుగణన గణాంకాల ప్రకారం 3లక్షల 42వేల పశువులున్నాయి. వీటికి ఐనాఫ్ పథకం అమలు తీరు, పశుగణ అభివృద్ధి సంస్థ పర్యవేక్షణలో, గోపాలమిత్రల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగుతుంది. పశువు వయస్సు, రంగు, ఆరోగ్య పరిస్థితి యజమాని సెల్ నంబర్ తదితర అంశాల సమగ్ర సమాచారం ఆన్‌లైన్‌లో పొందుపర్చగానే సెంట్రల్ సర్వర్ నుంచి బార్‌కోడ్ వస్తుంది. దీని ద్వారా యజమానికి పశువుకు సంబంధించిన సమగ్ర సమాచారం తెలుసుకునేందుకు అవకాశం ఉంటుంది. పశువులకు రోగనిరోధక టీకాలు ఇవ్వాల్సిన సమయం, గర్భస్థ స్థితి, వాటికి ఇస్తున్న పోషకాహార వివరాలు, రైతుల సెల్‌ఫోన్‌కు మెసెజ్‌లు వస్తాయి. కేవలం ఒకసారి అంతకుమించి గర్భం దాల్చిన పశువులకు మాత్రమే ఈ ఆధార్ నెంబర్‌తో కూడిన బార్‌కోడ్ ట్యాగ్‌లను అందజేయనున్నారు.

పశువుల అక్రమ రవాణాకు చెక్

బార్‌కోడింగ్ వేయడం ద్వారా సబ్సిడీ ద్వారా వచ్చే పశువులు పక్కదారి పట్టకుండా అక్రమాలకు చెక్‌పెట్టే అవకాశం ఉంటుంది. పశువులకు అందాల్సిన పోషకాహార వివరాలను ఫోన్ ద్వారా యజమానికి తెలియజేస్తే ఐనాఫ్ పథకంలో ఒకసారి నమోదైన పశువుల వివరాలు చనిపోయే వరకు తెలుసుకునే వీలుంది. అంతేకాకుండా వీధుల్లో సంచరించే ఆవుల సంరక్షణ బాధ్యత కేంద్రప్రభుత్వానిదే. అందులో భాగంగా ఆవులు సంరక్షించేందుకు వీలుగా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. అదే విధంగా ఎక్కడైనా ఆవుల అక్రమ రవాణా సాగుతుంటే ఆ సమాచారాన్ని హెల్ప్‌లైన్ నంబర్‌కు అందజేస్తే అధికారులు చర్యలు తీసుకుంటారు.

జిల్లాలో పూర్తైన శిక్షణ

జిల్లాలో ఇప్పటికే 12 అంకెలతో పాటు బార్‌కోడ్ గల ట్యాగ్‌ల ఏర్పాటుకు సంబంధించిన శిక్షణను పశువైద్యాధికారులు, గోపాలమిత్రలకు అందజేశారు. ఉమ్మడి జిల్లాలోని దాదాపు 3లక్షల 42వేల పశువులకు ఈ ట్యాగ్‌లను ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు శిక్షణను పూర్తిచేసిన అధికారులు త్వరలోనే గోపాలమిత్రలతో పాటు పశువైద్యాధికారులకు ట్యాబ్‌లను అందించనున్నారు. ట్యాబ్‌ల అందజేతతో ఈ ప్రక్రియ మరింత వేగవంతం కానుందని చెప్పవచ్చు.

ఉమ్మడి జిల్లాలో ఈ ప్రక్రియను ప్రారంభించాం

ఉమ్మడి జిల్లాలో ఈ ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించాం. ప్రతి పశువుకు ఆధార్ నంబర్ కేటాయించేందుకు కేంద్రప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పని చేస్తున్నాం. ఉమ్మడి జిల్లాలో కొత్త జిల్లాలకు అనుగుణంగా గోపాలమిత్రలకు ఇప్పటికే శిక్షణను ఇచ్చాం. ప్రక్రియను ప్రస్తుతం మాన్యువల్‌గా చేస్తున్నారు. త్వరలో ట్యాబ్‌లు అందజేసి, ఆన్‌లైన్‌ను వేగవంతం చేస్తాం. ఈ విధానం పూర్తైతే పశుపోషకులకు వైద్యం మరింత చేరువ అవడంతో పాటు పశువుల ఆరోగ్యానికి సంబంధించిన వివరాలను అందజేయడం సులువు అవుతుంది. మనుషులకు పశువుల ద్వారా వచ్చే వ్యాధులకు సంబంధించి ఏవైనా పశువులు ఉంటే వాటి గుర్తింపుతో పాటు తొలగించేందుకు వీలుగా ఈ ప్రక్రియ దోహదం చేస్తుంది.

- రాంజీ, ఉమ్మడి మెదక్ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈవో

జిమ్మిక్కులు.. చిక్కులు



శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్నా మూఢ నమ్మకాల చీకట్లు తొలగడం లేదు. ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని బురిడీ బాబాలు పుట్టుకొస్తూనే ఉన్నారు. మంత్రాలు, మాయలతో ఇంకా మభ్యపెడుతూనే ఉన్నారు. వాటిపై అవగాహన లేకుంటే అనర్థాలే అని హెచ్చరిస్తున్నారు పరిశోధకులు. ప్రజల్లో మార్పునకు కృషి చేస్తున్నారు బ్రేక్ త్రూ సైన్స్ సొసైటీ (బీఎస్‌ఎస్) ప్రతినిధులు. 1991లో కోల్‌కాతా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ సుశీల్‌కుమార్ ముఖర్జీ తన స్నేహితులు ధ్రువ్ ముఖర్జీ, సౌమిత్రి బెనర్జీతో కలిసి బీఎస్‌ఎస్‌ను స్థాపించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు సంస్థ ఆధ్వర్యంలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. నగరంలోనూ కార్యక్రమాలు చేపడుతున్నారు.

సంస్థ లక్ష్యాలు.. ఉద్దేశాలు

గొప్ప శాస్త్రవేత్తల జీవితాలను విద్యార్థులకు, సమాజానికి తెలియజేయడం.. సైన్స్‌లో నైతిక విలువలను కాపాడడం ప్రధాన ఉద్దేశంగా సంస్థ బీఎస్‌ఎస్ పని చేస్తోంది. సైన్స్‌ను స్వార్థం, డబ్బు సంపాదన కోసం కాకుండా సమాజం కోసం ఉపయోగించాలనేదే ప్రధాన ధ్యేయం. దేశ వ్యాప్తంగా 23 రాష్ట్రాల్లో 70 వేల మంది వలంటీర్లు ఇందులో ఉన్నారు. తెలుగు రాష్ట్రాల్లో సుమారు 1500 మంది పని చేస్తున్నారు. సైన్స్‌పై సదస్సులు, సమావేశాలు, ప్రదర్శనలు, మూఢ నమ్మకాల గురించి వివరించడం, మిరాకిల్స్‌ను బయటపెట్టడం చేస్తున్నారు.

ఇవి తెలుసుకోండి...

- కాగుతున్న నూనె నుంచి బజ్జీలు తీయడానికి ముందే బురిడీ బాబాలు చేతులకు నూనె రాసుకుంటారు. దీని వల్ల చేతికి వేడి తగలడానికి సమయం పడుతుంది. కాగుతున్న నూనెలో ముంచిన చేయిని క్షణాల్లో బయటికి తీస్తే బొబ్బలు ఏర్పడవు.
- అగ్నిగుండంలో నడిచే ముందు కాళ్లను కడుక్కుంటారు. పాదం కింద పొర మందంగా ఉంటుంది. నిప్పులపై వారు పరుగెత్తుకుంటూ వెళ్తారు. వేడికి పాదానికి ఉన్న తేమ ఆరుతుంది కానీ వారికి ఏమీ కాదు. ఎక్కువ సేపు ఉంటే మాత్రం బొబ్బలు ఏర్పడుతాయి.
- చేతిపై నిప్పును వేసుకునే ముందు నూనె, నీటితో చేతిని తడుపుతారు. చర్మం కాలడానికి 5 నుంచి 6 సెకన్లు పడుతుంది. ఆ సమయంలోపే వారు నిప్పును రాసుకోవడం పూర్తి చేస్తారు.
- పొటాషియం పర్మాంగనేట్‌లో గ్లిజరిన్ వేస్తే మంట పెద్దగా వస్తుంది. ఒక్కసారిగా భగ్గుమంటుంది. మంత్రాల ద్వారా అంత మంట రాదు. కేవలం కెమికల్ రియాక్షన్ వల్ల మాత్రమే మంట వస్తుంది.

బేసిక్స్ సైన్స్‌పై తగ్గుతున్న పరిశోధనలు

ప్రపంచ వ్యాప్తంగా బేసిక్స్ సైన్స్‌పైన పరిశోధనలు తక్కువగా జరుగుతున్నాయి. ఆయా దేశాల ప్రభుత్వాలు ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించడం లేదు. దీంతో కొత్త ఆవిష్కరణలు రావడం లేదు. ఏప్రిల్ 22న ప్రపంచ వ్యాప్తంగా 600 ప్రధాన నగరాల్లో శాస్త్ర పరిశోధనలకు సరిపడా బడ్జెట్ కేటాయించాలని శాస్త్రవేత్తలు భారీ ప్రదర్శనలు నిర్వహించారు. మన దేశంలో బీఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ప్రదర్శనలు జరిగాయి. బేసిక్స్ సైన్స్‌పై పరిశోధనలు లేకపోతే ప్రమాదకర పరిస్థితులు ఏర్పడతాయి.



బీఎస్‌ఎస్ ప్రదర్శన (ఫైల్)

1931లో సర్ సీవీ రామన్ తర్వాత భారతీయులెవరూ పరిశోధనల్లో నోబెల్ బహుమతిని సాధించలేక పోయారు.

బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి




దేశ బడ్జెట్‌లో విద్యకు 10 శాతం, పరిశోధనలకు జీడీపీలో 3 శాతం కేటాయించాలి. ఐఐటీ, ఎన్‌ఐటీ, ఐఐఎస్‌ఈఆర్ లాంటి సంస్థలు నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. రాజ్యాంగంలో పొందుపరిచిన 51ఎ (హెచ్)ఆర్టికల్‌ను అమలు చేయాలి. సైన్స్‌కు ప్రాముఖ్యత ఇవ్వాలి. బీఎస్‌ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు, ప్రజలకు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పిస్తున్నాం.

-గంగాధర్, బీఎస్‌ఎస్ తెలుగు రాష్ట్రాల కన్వీనర్



నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ వద్ద ఎస్సారెస్పీ 'పునరుజ్జీవ' పనులకు శంకుస్థాపన చేస్తున్న సీఎం కేసీఆర్



పైలాన్‌ను ఆవిష్కరిస్తున్న కేసీఆర్

జన గోదారి

ఎస్సారెస్పీ 'పునరుజ్జీవ' సభ సక్సెస్

అన్నిదారులూ 'సాగర'ం వైపే.. ఎటూ చూసినా జనమే జనం.. వెరసి గోదారి జనసంద్రంగా మారింది. ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ వద్ద శంకుస్థాపన చేసిన ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి రాష్ట్ర నలుమూలల నుంచి టీఆర్ఎస్ శ్రేణులతో పాటు అన్నదాతలు లక్షలాదిగా తరలొచ్చారు. అనంతరం నిర్వహించిన సభలో సీఎం కేసీఆర్ ప్రసంగం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. మొత్తమ్మీద సీఎం 'పునరుజ్జీవ' సభ సక్సెస్ కావడంతో టీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్తేజం నెలకొంది.

- ఆంధ్రజ్యోతి, నిజామాబాద్



పోచంపాడ్ సభా వేదికపై ప్రజలకు సీఎం అభివాదం





తండ్రి ప్రసంగిస్తుండగా.. ఫొటో తీస్తున్న తనయ, నిజామాబాద్ ఎంపీ కవిత



ఎస్సారెస్పీ వద్ద భారీగా స్తంభించిన ట్రాఫిక్



సభలో కేసీఆర్‌కు ఆత్మీయ సన్మానం





మాట్లాడుతున్న మంత్రులు హరీశ్‌రావు, పోచారం



ఎండవేడిమికి తట్టుకోలేక పేపర్లను అడ్డు పెట్టుకున్న మహిళలు

What is 'BHARAT 22' ?

BANK PO/ CLERKS EXAM SPECIAL

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. A 'PCR' can potentially help banks in credit assessment and pricing of credit as well as in making risk-based, dynamic and countercyclical provisioning. What is PCR?
a) Computer
b) Public Credit Registry (PCR)
c) Video Game d) Public Telephone
e) None of these

2. Consequent to the change in the Repo rate, the Marginal Standing Facility (MSF) rate stands adjusted to what per cent (August,2017) ?
a) 6.25 b) 3 c) 4 d) 9 e) 10

3. Consequent to the change in the Repo rate, the Reverse Repo rate under the LAF stands adjusted to _____ percent (August, 2017).
a) 5.75 b) 12 c) 14 d) 18 e) None of these

4. Repo rate under the Liquidity Adjustment Facility (LAF) is reduced by 25 basis points from 6.25 per cent to _____ per cent (August, 2017).
a) 3.5 b) 6.0 c) 9 d) 12 e) None of these

5. Cash Management Bills will have the generic character of which of the following ?
a) Cheques b) Treasury Bills
c) DDs d) Cash Certificates
e) Gift Cheques

6. The Reserve Bank of India, in consultation with the Government of India, has issued eight tranches of Sovereign Gold Bonds for a total value of how much till date?
a) Rs. 5400 crore b) Rs.1000 Crores
c) Rs.500 Crores d) Rs.100 Crores
e) None of these

7. It is recognised that declaration of a natural calamity is in the domain of the 'Sovereign'. Here 'sovereign' means what ?
a) Central / State Governments b) NGOs
c) Family Trusts d) Private Companies
e) None of these

8. Which banks names have been excluded from the Second Schedule to the Reserve Bank of India Act, 1934 recently?
a) State Bank of Bikaner and Jaipur, State Bank of Hyderabad,
b) State Bank of Mysore, State Bank of Patiala,
c) State Bank of Travancore
d) BharatiyaMahila Bank
e) All the above six banks

9. Bank Rate stands adjusted by 25 basis points from 6.50 percent to 6.25 percent with effect from which date ?
a) August 02, 2017 b) 15.8.2017
c) 24.7.17 d) 1.7.2017
e) None of these

10. Which categories come under 'priority sector' in banks?
a) Agriculture ; Micro, Small and Medium Enterprises (MSMEs)
b) Export Credit ; Education
c) Housing ; Social Infrastructure
d) Renewable Energy e) All the above

11. What is 'BHARAT 22' ? Give details ?
a) It is a new Exchange Traded Fund (ETF)
b) Bharat 22 consists of 22 stocks of CPSE's, PSB's & strategic holding of SUUTI
c) Bharat 22 is a well diversified portfolio with 6 sectors (Basic Materials, Energy, Finance, FMCG, Industrials & Utilities).
d) All the above e) None of these

12. What is the target under priority sector lending for Small and Marginal Farmers etc.?
a) 8% b) 12% c) 4% d) 15%
e) None of these

13. During the first financial year of operation, how much Export Credit will be sanctioned as loan per borrower to units having turnover of up to Rs. 100 crore for classification as priority sector?
a) Subject to a limit of up to Rs. 25 crore
b) Rs.50 Crores c) Rs.75 Crores
d) Rs.40 Crores e) None of these

14. Upto which amount, the Educational loans sanctioned to individualswill be eligible for priority sector lending?
a) upto Rs.10 lakh irrespective of the sanctioned amount
b) Rs.50 Lakhs c) Rs.40 Lakhs
d) Rs.25 Lakhs e) None of these

15. Government had decided to open six new DRTs at which places ?
a) Ernakulam (Kerala),
b) Bengaluru (Karnataka),
c) Hyderabad (Telangana),
d) Dehradun (Uttarakhand), Chandigarh (UT) and Siliguri (West Bengal).
e) All the above

16. Bank loans up to a limit of Rs. 15 crore can be sanctioned to borrowers for which purposes?
a) Solar based power generators,
b) Biomass based power generators
c) Wind mills, micro-hydel plants and
d) For nonconventional energy based public utilities viz. street lighting systems, and remote village electrification.
e) All the above

17. Priority sector loans given to which of the following borrowers will be considered under Weaker Sections category?
a) Small and Marginal Farmers
b) Artisans, village and cottage industries where individual credit limits do not exceed? 1 lakh
c) Scheduled Castes and Scheduled Tribes
d) Distressed farmers indebted to non-institutional lenders
e) All the above

18. The term "all-inclusive interest" includes which of the following?
a) Interest (effective annual interest)
b) Processing fees c) Service charges
d) All the above e) None of these

19. What is currency of South African?
a) Pound Sterling b) Yuan
c) Rand d) Shilling e) Yen

20. Banks are allowed, at the time of sanction of project loans, to sanction a 'stand-by credit facility' to fund unforseen project cost overruns, if needed. Such 'stand by credit facilities' are sanctioned at the time of initial financial closure, but disbursed only when?
a) When there is a cost overrun.
b) When there are floods
c) When there is cyclone
d) When there is earthquake
e) None of these

21. At present in RBI, how many Dy. Governors are working?
a) N.S.Vishwanathan
b) Dr. Viral V. Acharya
c) Shri B.P.Kanungo
d) All the above three e) None of these

22. Hathkargha Samvardhan Sahayata Scheme under which Government of India assists whom?
a) Textile mill owners
b) Weavers by bearing 90% of the cost of new looms
c) Steel factories d) Zinc miners
e) Coal mines

23. Under MUDRA scheme, weavers can avail how much loan with no requirement for any security whatsoever?
a) Rs.20 Lakhs
b) Ranging from Rs. 50,000/- to Rs. 10 lakh
c) Rs.30 Lakhs d) Rs.40 lakhs
e) None of these

24. What is the prime objective of holding National Handloom Day (2017) in Guwahati?
a) Environment protection
b) To empower women and girls
c) Girls marriage d) Road transport
e) None of these

25. Weavers' Service Centres (WSCs) will henceforth serve as a one-stop centre for weavers, providing which services?
a) Banking, passport,
b) Insurance, PAN card, c) Voter ID
d) AADHAAR e) All the above

26. How many 28 WSCs are there under the Office of Development Commissioner (Handlooms), Ministry of Textiles, functioning in various parts of the country ?
a) 50 b) 28 c) 100 d) 75
e) None of these

27. Accepting the request of Dr. Arvind Panagaria to relieve him from the post of Vice-Chairperson, NITI Aayog w.e.f. 31.08.2017, who is appointed in that post?
a) Rajiv Gauba b) Dr. Rajiv Kumar
c) DurgaShanker Mishra d) NK Sinha
e) Aruna Sundararajan

28. What is the current grading pattern of NAAC for accreditation?
a) A++, A+, A, grades
b) B++, B+, B, grades
c) C grade d) D grade e) All the above

29. As per Reserve Bank of India (RBI), there were 11517 Non Banking Financial Companies (NBFCs) (as of March, 2017) registered with them. What are the different types of NBFCs?
a) Deposit accepting NBFCs (NBFC-D)
b) Systemically Important Non Deposit accepting NBFCs (NBFC-ND-SI)
c) State run NBFCs d) All the above
e) None of these

30. Under the 'Indradhanush Plan', the Government of India proposed to make available how much, out of budgetary allocations for four years (upto Financial Year 2018-19)?
a) Rs.70,000 crores b) Rs.1 Lakh crores
c) Rs.2 Lakh crores d) Rs.3 Lakh cores
e) None of these

31. 1.71 crore assets of MGNREGS have been geo-tagged so far and are in the public domain. 5.5 crore workers are already on the ABPS and the Aadhaar numbers of 9.23 crore workers have been seeded so far in NREGA Soft MIS. What is ABPS?
a) Income - Tax
b) Aadhaar-based Payment System
c) GST d) Passport e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

1) b	5) b	9) a	15) e	21) d	27) b
2) a	6) a	10) e	16) e	22) b	28) e
3) a	7) a	11) d	17) e	23) b	29) d
4) b	8) e	12) a	18) d	24) b	30) a
		13) a	19) c	25) e	31) b
		14) a	20) a	26) b	

JOBS ఉద్యోగాలు

ఎన్ఐఏ

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద(ఎన్ఐఏ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: లెక్చరర్స్(ద్రవ్యగుణ, ప్రసూతి తంత్ర & స్త్రీ రోగ, శరీర్ క్రియ& శరీర్ రచన, పంచకర్మ వైద్య), పాథాలజిస్ట్, మెడికల్ లేబొరేటరీ టెక్నాలజిస్ట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్
వయసు: పోస్టును అనుసరించి 35 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: పోస్టును అనుసరించి (పీజీ/ఎండి)(ఆయుర్వేద/పంచకర్మ/ పాథాలజీ)/ డిగ్రీ(మెడికల్ లేబొరేటరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.2000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.1000)
దరఖాస్తు పంపాల్సిన చిరునామా: Director, National Institute of Ayurveda, Jorawar singh Gate, Amer Road, Jaipur- 302002
వెబ్‌సైట్: www.nia.nic.in

ఐఐఎం(కోజికోడ్)

కోజికోడ్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: జూనియర్ ఇంజనీర్(సివిల్ 2, ఎలక్ట్రికల్ 1), అసిస్టెంట్ 5, అకౌంటెంట్ 2, చీఫ్ పర్చేజ్ మేనేజర్ 1, చీఫ్ మేనేజర్(హెచ్ఆర్ 1), ఇఆర్‌పి అడ్వైజర్ 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
చిరునామా: Senior Administrative Officer(HR), Indian Institute of Management Kozhikode, IIM Kozhikode Campus PO, Kunnamangalam Kozhikode, Kerala - 673570
వెబ్‌సైట్: www.iimk.ac.in

ఎన్‌సిడిసి

నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్(ఎన్‌సిడిసి)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: రీసెర్చ్ అసోసియేట్ 1, మెడికల్ సోషల్ వర్కర్ 6, ల్యాబ్ టెక్నీషియన్ 3, ఫీల్డ్ వర్కర్ 3
అర్హత: పోస్టును అనుసరించి పిహెచ్‌డి(లైఫ్ సైన్స్/ స్టాటిస్టిక్స్/ ఎపిడిమియాలజీ/ పబ్లిక్ హెల్త్)/ డిగ్రీ(సోషల్ వర్క్/ సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ పీజీ(సోషల్ వర్క్/సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ ఇంటర్ + డిప్లొమా(మెడికల్ లేబరేటరీ టెక్నీషియన్)/డిఎంఎల్‌టి పూర్తిచేసి ఉండాలి.
వయసు: 28 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: స్కిల్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు రిజిస్టర్ చేసుకొనే తేదీ: ఆగస్టు 23
చిరునామా: Central Seminar Hall, NCDC, 22- Sham Nath Marg, Civil Lines, Delhi - 54
వెబ్‌సైట్: www.ncdc.gov.in

ఓఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్‌జిసి), సదరన్ సెక్టర్‌లో పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
భర్తీ చేసే పోస్టులు: టెక్నికల్ అసిస్టెంట్ గ్రేడ్-3 (కెమిస్ట్రీ), జూనియర్ అసిస్టెంట్ టెక్నీషియన్ (డిజీల్), జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ మోటార్ వెహికిల్ డ్రైవర్, జూనియర్ ఫైర్‌మ్యాన్, అసిస్టెంట్ గ్రేడ్-3 (మెటీరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్ మేనేజ్‌మెంట్).
ఎంపిక: రాత పరీక్ష ఆధారంగా
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 17, 2017
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
